## సభ్యసమాజం తలదించుకునేలా వ్యాఖ్యలు సరికాదు : ఉండవల్లి శ్రీదేవి



**కోవూరు జూలై 9 ప్రభాతవార్త :** మహిళలపై సభ్య సమాజం తల దించుకునేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవీ అన్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు చీదరించుకుం టున్నారని చెప్పారు. బుధవారం మధ్యాహ్నం నెల్లూరు నగరంలోని విపిఆర్ నివాసానికి వచ్చిన ఆమె ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని కలిసి సంఘీభావం తెలియజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశాంతిరెడ్డి గారి వ్యక్తిత్వ హననానికి పాల్పడడం దారుణమని, పూజించాల్సిన మహిళలపై సభ్యసమాజం తలదించుకునేలా వ్యాఖ్యలు సరికాదన్నారు. ఇటీవల అమరావతి మహిళలపై వైసీపీ నేతలు నీచంగా మాట్లాడారని గుర్తు చేశారు. వైసీపీ పేటీఎం బ్యాచ్ మహిళల గురించి దారుణంగా మాట్లాడుతున్నారని చెప్పారు. ఎంపీగా పోటీ చేసి డిపాజిట్లు దక్కని అనిల్ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. వైసీపీలో ఉన్నప్పుడు వేమిరెడ్డి దంపతులని దేవుళ్ళు అన్నారని, ఇప్పుడు పార్టీ మారిపోతే వ్యక్తిత్వ హననానికి పాల్పడటం సమంజసం కాదన్నారు. తల్లి, చెల్లిని పక్కన పెట్టారని, బాబాయ్ హత్య జరిగితే చెల్లికి న్యాయం చేసారా అని ప్రశ్నించారు. నారా లోకేష్‌కి చీర, సారె పంపిస్తామని మాజీ మంత్రి రోజా అన్నారని, అసెంబ్లీలో ఇష్టంవచ్చిన్నట్లు మాట్లాడారని అన్నారు. అందుకే మోనార్క్‌గా వ్యవహరించిన జగన్మోహన్ రెడ్డిని ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారన్నారు. పర్యటనల పేరుతో కార్యకర్తలన్ని చంపేస్తున్నారని, అమరావతికి పరిశ్రమలు రానీకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎస్సి కార్పొరేషన్ నిధులను గత ప్రభుత్వం తొక్కేసిందని, ప్రసన్న కుమార్ రెడ్డి తన వ్యాఖ్యలని వెనక్కి తీసుకుని ప్రశాంతిరెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనను జగన్ ఖండించకుంటే మిమ్మల్ని మహిళా లోకం క్షమించదని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకురాలు తాళ్ళపాక అనురాధ, భూలక్ష్మి, ఇతర మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## కండలేరులో 31.175 టీయంసీల నీటిమట్టం



**రాపూరు, జూలై 9, ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జళాశయంలో బుదవారం ఉదయం నాటికి జళాశయంలో 31.175 టీయంసీల నిటిమట్టం నమెదు అయినట్లు కండలేరు ఎఇ తిరుమలయ్య తెలిపారు. జళాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 2160 క్యూసెక్కులు, లో లేవల్ స్యూయిస్ ద్వారా 70 క్యూసెక్కులు,హైలెవల్ కెనాల్ నుండి 70 క్యూసెక్కుల చోప్పున మొత్తం 2300 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## సంక్షేమ పథకాల సద్వినియోగం చేసుకోండి

- రుణ, జీవనోపాధి కార్యాచరణ పై అవగాహన
- సంఘాలను బలోపేతం చేసేందుకు గ్రూపుల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, జూలై 9, ప్రభాతవార్త** జిల్లాలో స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసేందుకు గ్రూపుల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని డిఆర్డిఏ సమావేశ మందిరంలో రుణ, జీవనోపాధి కార్యాచరణ ప్రణాళికపై కలెక్టర్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. తొలుత డిఆర్‌డిఏ పిడి నాగరాజకుమారి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల డిజిటలైజేషన్ ప్రక్రియ, జీవనోపాధి కోసం కల్పిస్తున్న రుణ సౌకర్యాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల డేటాను పక్కాగా డిజిటలైజేషన్ చేయాలని, రుణ చెల్లింపులను మెరుగుపరుస్తూ రుణ పరిమితిని పెంచి వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు మైక్రో క్రెడిట్ ప్లాన్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పిస్తూ చిన్న చిన్న యూనిట్లు స్థాపించేందుకు సహకరించాలన్నారు. వ్యవసాయ శాఖ, పశుసంవర్ధకశాఖ, మత్స్యశాఖ ఆధ్వర్యంలో రైతులు, మత్స్యకారులు, పాడి రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులను విరివిగా అందించి, సులభతరంగా బ్యాంకు రుణాలు పొందేందుకు కృషిచేయాలన్నారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార పరిశ్రమ క్రమబద్ధీకరణ పథకం ద్వారా రెడి టూ ఈట్, రెడీ టు కుక్ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు పొదుపు గ్రూపుల మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను గుర్తించి ఈ పథకం ద్వారా రుణాల మంజూరు చేయాలని అధికారులు, బ్యాంకర్లను కలెక్టర్ ఆదేశించారు. తొలుత డిఆర్డిఏ కార్యాలయ ప్రాంగణంలో లబ్ధిదారులకు సబ్సిడీపై కేటాయించిన పిండి మిల్లులు, చపాతీ తయారీ మిషన్లు, వ్యవసాయ యాంత్రికరణ పరికరాల యూనిట్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ నాగా రాజ కుమారి, ఎల్‌డిఎం మణిశేఖర్, నాబార్డు డిడిఎం బాబు, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, పశు సంవర్ధక జెడి రమేష్‌నాయక్, మత్స్యశాఖ అధికారి చాన్ బాష, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సుబ్బారెడ్డి, బ్యాంకర్లు, డిఆర్డిఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌ను కలసిన కృష్ణారెడ్డి



**కావలిరూరల్, జూలై 9, ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టి రాష్ట్ర అధ్యక్షులుగ పివిఎన్ మాధవ్ నూతన భాద్యతలు చేపట్టి విజయవాడలో బుదవారం ప్రమాణస్వీకారం చేసిన సందర్భాన భారతీయ జనతాపార్టి రాష్ట్ర మాజి ఎగ్జిక్యూటివ్ మెంబర్ రామిరెడ్డి కృష్ణారెడ్డి ఆయన ఆనుచరులతో మాధవ్‌ను మర్యాదపూర్వకంగ కలసి దుశ్శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్బంగ రామిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడారు. భారత ప్రధాని నరేంద్రమోది ఈదేశ ప్రజలకోసం ఎంతో ప్రతిష్టాత్మకంగ చేపట్టిన సంక్షేమ పదకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి బిజెపి పార్టి అభివృద్దికి కృషిచేస్తానని తెలిపారు. తాను కావలి నియోజకవర్గంలో బిజెపి అభివృద్దికి చేసిన పలు కార్యక్రమాల గూర్చి రాష్ట్ర అద్యక్షుడు మాధవ్‌కు తెలియజేశారు.

## సదరన్ చానెల్ కాలువ పనులు పరిశీలించిన ఎంపీ

నెల రోజుల లోగా పనులు పూర్తి కావాలి



**కోవూరు జూలై 9 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలో ఉన్న సదరన్ చానెల్ కాలువ పనులు గత సంవత్సర కాలంగా రైతుల నిరసన కారణంగా ఆగిపోయి ఉన్న విషయం విధితమే. ఈ మేరకు పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి ఈ సదరన్ చానెల్‌లో బ్రిడ్జి పనులు అసంపూర్తిగా ఉన్న విషయాన్ని ఇటీవల ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు బుధవారం ఆయన ఈ ప్రాంతానికి వచ్చి ఇరిగేషన్ , జాతీయ రహదారి, రైల్వే శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సదరన్ చానెల్ కాలువపై 8 ఎకరాల ఆయకట్టు ఉందని అయితే ఈ పనులు చేపట్టే దశలో రైల్వే బ్రిడ్జి నుంచి 67వ జాతీయ రహదారి వరకు చేసపట్టే పనులు సక్రమంగా లేక ఇబ్బందిగా ఉండడంతో రైతులు పనులు ఆపివేశారన్నారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో బండ్ ఏర్పాటు చేసి లైనింగ్ పనులు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం చేపడుతున్న ఈ పనులు నెల రోజుల్లోగా పూర్తి కావాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. ప్రస్తుతం తాత్కాలికంగా ఈ పనులు చేపట్టడం జరుగుతుందని, అనంతరం ప్రత్యేకంగా ఈ ప్రాంతంలో ఒక గోడ ఏర్పాటు చేసేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ఆగి ఉన్న ఈ మినీ జాతీయ రహదారి పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, జొన్నవాడ ఉత్సవ కమిటీ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, ఇరిగేషన్ డీఈ పెంచలయ్య, ఏఈ శ్రీనివాసులు, తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, పార్టీ నేతలు జెట్టి మదన్‌రెడ్డి, సీహెచ్ పెంచలయ్య, జి. వెంకయ్య, డి. శ్రీనివాసులు నాయుడు, విన్నకోట రాధాకృష్ణ, బాల రవి, శ్రీనివాసులు, రమేష్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు సునీల్‌రెడ్డి, నాగరాజు, విజయకుమార్, వేగూరు సర్పంచ్ అమరావతి, కోవూరు నీటి సంఘం అధ్యక్షుడు అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, జహంగీర్, మసూద్, దండి సతీష్, తదితరులు ఉన్నారు.

## ప్రసన్న ... మరోసారి నోరు జారితే కోవూరు

మహిళలే తగిన శాస్తి చెస్తారు : ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి





**బుచ్చి జులై 9 ప్రభాతవార్త** తెలుగింటి ఆడబిడ్డకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, నారా భువనేశ్వరీకి, మంత్రి నారాలోకేష్‌కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెంలోని 5, 12 వవార్డులలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతు వైసిపి నేత ప్రసన్న ఓర్వలేక తనపై లేని పోని ఆరోపణలు చేశాడని ఆమె మండిపడ్డారు. తల్లిలాంటి నాపైన లేని పోని మాటలు మాట్లాడినందుకు కడుపు మండిన బిడ్డలు ఎవ్వరు ఏదో చేస్తే మాపైన నింద వేశాడని ఆమె విమర్శించారు. ప్రసన్న మాట్లాడిన మాటలు తల్లికో... చల్లికో చూపిస్తే చెంప పగలగొడతారని అన్నారు. ప్రసన్న చరిత్ర కోవూరు ప్రజలందరికి తెలుసునని ఆమె విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డి గారు మీ కుటుంబసభ్యులను ఇలా మాట్లాడితే మీరు ఉరుకుంటారా అని ఆమె ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యేకి మహిళలు హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.

❖ ఈకార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాళెం మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, సినీయర్ నాయకులు కమలాకర్‌రెడ్డి, జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, వింజం రామానాయుడు, మోర్ల మురళీ, టౌన్ అద్యక్షులు గుత్తా శ్రీనివాసులు, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, రాచూరు సత్యనారాయణ, బత్తల హరికృష్ణా, మైనార్టీనాయకులు షేక్ ఫర్వీనా, షేక్ షబ్బీర్, సర్దార్, అక్తర్ షబ్బీర్, సుల్తాన్ దశరద్, మహేష్‌నాయుడు, వల్లూరు శ్రీనివాసులు, పలువురు టిడిపినాయకులు పాల్గోన్నారు.

## ప్రతి ఇంటికి సోలార్ కనెక్షన్ ఖచ్చితంగా పెట్టుకోవాలి



**తోటపల్లిగూడూరు, జులై 9, ప్రభాతవార్త** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రవేశపెడుతున్న సోలార్ కనెక్షన్లు ప్రతి ఇంటికి అమర్చుకోవాలని సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం తోటపల్లిగూడూరు మండలంలోని మాచర్లవారిపాలెం గ్రామంలో ఆయన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ మూడు ప్రధానమైన అంశాలు ప్రజల దృష్టికి తీసుకువచ్చారు. అందులో మొదటిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి సోలారన కనెక్షన్లు అమర్చుకోవాలన్నారు. పీ– 4 కార్యక్రమం ద్వారా స్కూళ్లను అభివృద్ధి చేసి అందరికి మంచి విద్యను అందించే విధంగా రాష్ట్ర ప్రభత్వం పాఠశాలలను భాగు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి. శివకోటారెడ్డి, నాయకుడు ఆదికేశవరెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గం మైనార్టీ నాయకులు అల్తాఫ్ పి. మస్తాన్‌రెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రసన్న లాంటి చీడ పురుగులను రాజకీయాల నుంచి తరిమేయండి

- నాకు అండగా నిలిచిన సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేషకు ధనవ్యావాదాలు
- అమ్మలా ఆదరిస్తూ అక్కలా అభిమానిస్తూ చెల్లిలా ఆప్యాయత చూపించిన కోవూరు నియోజకవర్గ ప్రజానీకానికి కృతజ్ఞతలు
- ఇంటింటికి తెలుగుదేశం అనేది ప్రజా సమస్యల పరిష్కార వేదిక
- పరిపాలన దక్షత కలిగిన సమర్థ పాలకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- కోవూరు టిడిపిలో కొత్త పాత వర్గాలు లేవు, ఉండేది చంద్రబాబు వర్గమే
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వెల్లడించారు





**విడవలూరు, జూలై 9, ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ ప్రజలు తనపై చూపుతున్న ఆదరాభిమానాలు చూసి ఓర్వలేకే ప్రసన్న చెవాకులు పేలుతున్నాడని ఆగ్రహం స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలం వరిణి, దండిగుంట గ్రామాలలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఇంటిటికెళ్లి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. యోగ క్షేమాలు విచారిస్తూ స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక సమస్యల కారణంగా తల్లికి వందనం తదితర ప్రభుత్వ పధకాలు అందని వారి సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కరించ వలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. చెడు అలవాట్లకు దూరంగా వుండాలని స్థానిక యువతీ యువకులకు తెలియజేశారు. అలాగే సామాజిక మాధ్యమాల్లో పడి చదువులు పాడు చేసుకోకుండా క్రీడల పట్ల ఆసక్తి చూపాలంటూ వరిణి, దండిగుంట యువకులకు క్రికెట్ కిట్, వాలి బాల్ అందచేయాలని తెలిపారు. నడవలేని ఓ దివ్యాంగుడి అవస్థలు చూసి స్పందించిన ఎమ్మెల్యే విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ అందచేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. వరిణి గ్రామ పెద్దలతో కలిసి స్థానిక సమస్యలపై చర్చించారు. పంచాయతి స్థలాన్ని శ్మశానికి కేటాయించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేసిన పెన్షన్ల పెంపు, దీపం 2 పధకం ద్వారా ఏడాదికి ఉచితంగా 3 సిలెండర్లు, తల్లికి వందనం పథకాల గురించి ప్రజలకు వివరించారు. రైతులను ఆదుకునేందుకు ఈ నెలలో అన్నదాత సుఖీభవ పథకంతో పాటు ఆగష్టు 15 నుంచి అమలు చేయనున్న మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం గురించి తెలిపారు. దశాబ్దాలుగా పూడిక తీయని కాలువలకు మహర్దశ చేయడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా వరద ముప్పు నుంచి రక్షణతో పాటు ఆయుకట్టులోని చివరి ఎకరాకు సాగునీరు అంది పంటలు సుభిక్షంగా పండాయన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్య కొనుగోఇల్లు చేయడమే కాకుండా 24 గంటలలో హమాలీ కూలీలతో సహాఖాతాలలో రైతులకు అండగా నిలిచిందన్నారు. ఎవరి పట్ల ఎటువంటి వివక్ష పాటించనని అందరు తనకు సమానమేనన్నారు. కోవూరు నియోజకవర్గం టిడిపిలో కొత్త పాత వర్గాలు లేవని ఉండేది. ఈ కార్యక్రమంలో డి సి చైర్మన్ పాశం శ్రీహరి రెడ్డి, విడవలూరు టిడిపి మండల అధ్యక్షులు ఏటూరి శ్రీహరి రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి చెముకుల చైతన్య, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, ఆడపల శ్రీధర్ రెడ్డి, మల్లికార్జున, మాధవరావులతో పాటు టీడీపీ బూత్ కమిటీ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

## రొట్టెల పండగకు నాల్గో రోజు భక్తుల రద్దీ

సుమారు 2 లక్షల మందికి పైగా విచ్చేసిన భక్తులు
భారీగా విచ్చేసిన నెల్లూరు నగర ప్రజలు





**నెల్లూరు కలెక్టరేట్, జూలై 9, ప్రభాతవార్త** నెల్లూరు బారాషహీద్ దర్గాలో రొట్టెల పండుగకు 4వ రోజు భక్తుల రద్దీ కొనసాగింది. నెల్లూరు నగరవాసులు భారీగా విచ్చేశారు. బుధవారం సుమారు 2లక్షల మందికి పైగా భక్తులు దర్గాను దర్శించుకున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. దేశం నలుమూలల నుంచి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, మున్సిపల్ కమిషనర్ నందన్ ఆధ్వర్యంలో చేసిన ఏర్పాట్ల పట్ల భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ నందన్ ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అన్ని చర్యలు చేపట్టడంతో భక్తులందరూ సజావుగా దర్గాను దర్శించుకుని, రొట్టెలు మార్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. కోర్కెలు తీరిన వారు రొట్టెలను వదలడం, కోర్కెలతో వచ్చిన వారు ఆ రొట్టెలను స్వీకరించడం వంటి దృశ్యాలతో స్వర్ణాల చెరువు ఘాట్ పరిసర ప్రాంతాలు సరికొత్త శోభను సంతరించుకున్నాయి.

## రెవెన్యూ ఉద్యోగులు క్రీడా పోటీల్లో పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటాలి : జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ పిలుపు





**నెల్లూరు కలెక్టరేట్, జులై 9, ప్రభాతవార్త** బుధవారం ఉదయం నెల్లూరు నగర శివారులోని పోలీస్ శిక్షణ కేంద్రం సమీపంలో గల క్రికెట్ స్టేడియంలో రెవెన్యూ ఉద్యోగుల క్రీడోత్సవాల్లో భాగంగా ముందస్తుగా క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాయింట్ కలెక్టర్ టాస్ వేసి కలెక్టరేట్, కావలి గ్రూపుల మధ్య పోటీలను ప్రారంభించారు. కాసేపు సరదాగా క్రికెట్ ఆడిన జాయింట్ కలెక్టర్, అద్భుతంగా బ్యాటింగ్ చేసి గ్రౌండ్ మొత్తాన్ని కవర్ చేస్తూ బాల్ ను పరిగెత్తించి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పని ఒత్తిడితో ఉండే రెవెన్యూ ఉద్యోగులకు ఈ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ క్రీడల్లో రెవెన్యూ ఉద్యోగులందరూ తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. డిఆర్ఓ హుస్సేన్ సాహెబ్ మాట్లాడుతూ 11 నుంచి మూడు రోజులపాటు నెల్లూరు నగరంలో ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో పలు రకాల క్రీడలతో లాంఛనంగా రెవిన్యూ క్రీడోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ అనూష, రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అల్లంపాటి పెంచల్ రెడ్డి, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఐఎస్ఎల్ నిర్మాణాలు భేష్

**– వాడుకలో ఉండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన సెంట్రల్ కమిటీ సభ్యులు**



**కోవూరు జులై 9 ప్రభాతవార్త :** కోవూరు మండలం లేగుంటపాడు గ్రామ పంచాయతీ పరిధిలో గతంలో నిర్మాణం చేపట్టిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులను బుధవారం సెంట్రల్ కమిటీ సభ్యులు జె. మాణిక్యరావు నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ పంచాయతీ పరిధిలో గతంలో ప్రభుత్వ నిధుల ద్వారా చేపట్టిన వ్యక్తిగత మరుగుదొడ్లు ఏ కండిషనల్లో ఉన్నాయి.. నాణ్యతగా పనులు చేపట్టారా.. ప్రస్తుతం అవి వాడుకలో ఉన్నాయా.. నిరుపయోగంగా ఉన్నాయా అనే విషయాలపై ఆయన ఆరా తీశారు. గతంలో నిర్మాణం చేపట్టిన ఈ వ్యక్తిగత మరుగుదొడ్లు ప్రస్తుతం అందరూ వాడుతున్నట్లు కేంద్ర కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన చసుకోవాలన్నారు. గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా మారేందుకు ప్రజలు తమవంతుగా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి ఎస్కే సలీమ్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసులు, ఏఈ చైతన్య, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## పంచాయితీ పురోగతి శిక్షణా కార్యక్రమం



**కలువాయి జూన్ 9 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కలువాయి మండల పరిషత్ కార్యాలయం నందు పంచాయితీ పురోగతి సూచిక 2.0కి సంబందించి మండల స్దాయి అధికారులకు బుధవారం ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ స్దాయిలోసుస్దిర అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు అన్ని శాఖలకు సంబందించిన సమాచం గ్రామ పంచాయితీ స్దాయిలోపిఎఐ సైట్ నందు జులై 15 వ తేది లోపు డేటా ఎంట్రీ పూర్తి చేసి ఎంపిడిఒ లాగిన్కు పంచాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు డిజిటల్ అసిస్టెంట్లు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,ఎ.ఎన్.ఎంలు,కు శిక్షణా కార్యక్రమాన్ని ఇవ్వగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.వి రమేష్ బాబు, మాష్టర్ ట్రైనర్ల ఎస్ నరేంద్ర,కె శ్రీనివాసులు, తదితరులు పాల్గోన్నారు.

## కష్టాలో ఉన్న పేదల పక్షాన నిలబడే పార్టీ జనసేన



**సంగం జులై 9 ప్రభాతవార్త :** మా ప్రజా నాయకుడు డిప్యూటి సిఎం కొణిదల పవన్ కళ్యాణ్ సేవా స్పూర్తితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిట్కో ఛైర్మన్ వేములపాటి అజయ్కుమార్ సూచనల మేరకు సంగం మండల జనసేన పార్టీ సీనియర్ నాయకులు మరియు ఆత్మకూరు నియోజకవర్గం చిరంజీవి యువత అద్యక్షులు దాడి బాను కిరణ్ ఆద్వర్యంలో ఆత్మకూరు నియోజకర్గం జనసేన పార్టీ సీనియర్నాయకులు చదలవాడ హరీష్ కుమారు, సంగం మండలం జనసేన పార్టీ నాయకులు దువ్వూరు జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోకల శ్రీదర్ సహకారంతో ఆత్మకూరు నియోజకవర్గం సంగం మండలంలోని గాంధీ జనసంఘం ఎస్టి కాలనీ నందు ఇండ్ల లక్ష్మమ్మ,నెల్లూరు విజయలక్ష్మీ, ఈ రెండు నిరుపేద కుటుంబాలకు నెలకు సరిపడే నిత్య అవసర సరకులు జనసేన పార్టీ తరపున అందించడం జరిగింది. రానున్న రోజులలో పవన్ కళ్యాణ్ స్పూర్తితో మరెన్నో కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈకార్యక్రమంలో సంగం మండలం జనసేన పార్టీ ఉపాద్యాక్షులు చల్లా రవి చంద్ర, సంగం మండలం చిరంజీవియువత అద్యక్షులు అత్తిపాటి కృష్ణమోహన్, సంగం మండల జనసేన పార్టీ నాయకులు భాను చంద్ర,గాంధీ జన సంఘం జనసేన పార్టీ నాయకులు వినయ్, శ్రీను, ప్రదీప్, వెంకటేష్, వీర మహిళలు తదితరులు పాల్గోన్నారు.

## దుకాణాల వద్ద పోలీసుల సోదాలు




**కలువాయి జులై 9 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కలువాయిలో ఆపరేషన్ సేఫ్జోన్ క్యాంపస్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎస్ఐ ఎస్.కోటయ్య ఆద్వర్యంలో దుకాణాల వద్ద తనీఖీలు నిర్వహించారు. ఈ సందర్బంగా స్దానిక జడ్పి హైస్కూల్ పరిసర ప్రాంతాలలో పాన్ షాపులు ,ఫ్యాన్సీ దుకాణాలతోపాటు పలు వ్యాపార కేంద్రాల వద్ద పోగాకు, ఉత్పత్తులు, మత్తు పదార్దాలు, ఉన్నాయా అని దానిపై సోదాలు నిర్వహించారు.దుకాణ దారులను ఉద్దేశించి కోటయ్య మాట్లాడుతు యువత మత్తు వ్యసనాలపై ఆకర్షితులు కాకుండా నియంత్రణ కోసం ఈ చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.పాఠశాల పరిసరాలలో చట్ట విరుద్ద కార్యక్రమాలు నిర్వహించే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అదే విధంగా వాహన తనీఖీలు నిర్వహి ంచారు.ఈకార్యనరకమంలో పోలీసు సిబ్బంది పాల్గోన్నారు.

## మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన టీడీపీ నగర మహిళా అధ్యక్షురాలు రేవతి




**నెల్లూరు, జులై 9, ప్రభాతవార్త –వైద్యం :** నల్లపురెడ్డి రాజకీయ వంశ చరిత్రను మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్రెడ్డి రోడ్డున పడేశారని టీడీపీ నగర మహిళా అధ్యక్షురాలు కప్పిన రేవతి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బుధవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో ఆమె విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో మంత్రులు, ఎమ్మెల్యే ఎంపీలు మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడితే ఖండించిన దాఖలాలు లేవన్నారు. ముఖ్యంగా సంవత్సరం తర్వాత నెల్లూరులో ఒక చిలక గెరుకుంటూ వచ్చిందని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్పై తనదైన శైలిలో సెటైర్లు వేశారు.. నెల్లూరు రాగానే చిలక పలుకులు పలుకుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్కు ప్రజలకు చెప్పే స్థాయి లేదన్నారు. ఇక ధ్వంసం విషయానికి వస్తే నీ అంతగా ఎవరికి తెలియదన్నారు. టీడీపీ వారిపై దొంగ కేసులు పెట్టించిన అనిల్ కు తెలిసిన అంతగా ఎవరికి తెలియదని మండిపడ్డారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి రాజీనామా చేయాలంటూ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రసన్న అక్రమాలను ప్రశ్నించినందుకే కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి రాజీనామా చేయాలా అంటూ నిలదీశారు. ఎమ్మెల్యే ప్రశ్నిస్తే అగౌరవ పరచడం మాట్లాడటం అది వైసీపీకే చెల్లుతుందని రేవతి తెలిపారు. అనిల్ కుమార్ యాదవ్కి మాట్లాడే అర్హత లేదని, సిగ్గు శరం లేని వ్యక్తి అనిల్ కుమార్ యాదవ్ అని తెలిపారు. ముందు నీతులు మాని సంస్కారం నేర్చుకోవాలన్నారు. మీ కుటుంబాల్లోని మహిళలను కించపరిస్తే మీరు ఇలానే చూస్తారా అంటూ ఫైర్ అయ్యారు. మరోసారి నోరు తెరిచి మాట్లాడితే నీ చిట్టా బయట పెడతానంటూ సంచల వ్యాఖ్యలు చేశారు. అక్రమాలు దౌర్జన్యాల గురించి మాట్లాడే స్థాయి మీది కాదన్నారు. ఎన్ని చేసినా మహిళలు బెదిరిపోరన్నారు. రెట్టింపు ఉత్సాహంతో ముందుకు వెళ్తామన్నారు. ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం అయితే ఎలాంటి నాయకుడైన సరేచూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. వేమిరెడ్డి దంపతులు జిల్లాను అభివృద్ధి చేయడానికి వస్తే చూసి ఓర్వలేక ఇలాంటి పనులు చేస్తున్నారన్నారు. సభ్య సమాజం తలదించుకునేలా ప్రసన్న మాట్లాడటం సిగ్గు చేటు అన్నారు. వెంటనే క్షమాపణ చెప్పాలని డిఆండ్ చేశారు. 24 గంటల్లో మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్రెడ్డిని అరెస్టు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షురాలు భూలక్ష్మీ, ప్రధాన కార్యదర్శి విజయమ్మ, పార్లమెంట్ సెక్రటరీ శ్రీదేవి, సిటీ ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మీ, శిల్పా గౌసియా, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## క్షయ నివారణపై అవగాహన



**నెల్లూరు, జులై 9, ప్రభాతవార్త–వైద్యం :**నెల్లూరు జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టీబీ అధికారి డాక్టర్ ఎస్కే ఖాదర్ వల్లి ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లాలో ఉన్న క్షయ నివారణ సిబ్బందిఒత భక్త వత్సల నగర్ డీఎఫ్ఐటీలో నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావే శంలో నెల్లూరుజిల్లా లెప్రసీ ఎయిడ్స్, టబీ అధికారి మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న ఇంటెన్సిఫైడ్ టీబీ కార్యక్రమాన్ని టీబీ నోటిఫికేషన్ని, ప్రైసెంట్ టీబీ ఎగ్జామిషన్స్ ని జిల్లాలో టీబీ రోగులకు అందుతున్న సేవల గురించి సమీక్ష సమావేశంలో టీబీ యూనిట్ వారీగా రివ్యూ చేయడం జరిగింది. జిల్లాలో జరుగుతున్న ఇంటెన్సిపై టీవీ క్యాంపెయిన్ గురించి జిల్లాలో ఉన్న అందరి వనరబుల్ గ్రూప్స్ పాపులేషన్కి స్క్రీనింగ్ చేయాలని ఎవరికైతే 10 సింటమ్స్ ఉంటాయో వారందరికి కూడా స్పూటం కలెక్ట్ చేయాలని మిగిలిన వారందరికి చెస్ట్ ఎక్స్రే రెఫర్ చేయాలని అందరికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో నెల్లూరు జిల్లాలో ఉన్నటువంటి 13 టీబీ యూనిట్ సిబ్బంది, భవ్య స్టాపు, టీబీ నివారణ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ పంట నమోదు చేయించుకోవాలి



**ఉలవపాడు, జులై 9, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలం వీరేపల్లి, రామాయపట్నం రైతు సేవా కేంద్రాల నందు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి డి.విజయ్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ నందు ఖరీఫ్ 2025 పంట సీజన్కు గాను ఈ పంట నమోదు చేయడం ప్రారంభించారని, కావున మండలంలోని రైతులందరూ తమ గ్రామంలోని రైతు సేవ కేంద్రాలను వ్యవసాయ సహాయకులను సంప్రదించి తాము ఏ పంటను సాగు చేసే ఆ పంటను ఈ క్రాప్ నందు నమోదు చేయించుకోవాల్సిందిగా సూచించారు. ఈ పంట నమోదు వల్ల రైతులు అన్నదాత సుఖీభవ, పంట నష్టపరిహారం, పంట కొనుగోలు, పీఎం కిసాన్ వంటి అనేక పథకాలకు అర్హత పొందుతారని తెలియజేశారు. వ్యవసాయ పంటలతో పాటు ఉద్యాన పంటలు అయినటువంటి మామిడి, సపోటా, జామ, కలప జాతి వృక్షాలు జామాయిల్, సరుగుడు వంటి పంటలకు కూడా పంట నమోదు చేసుకోవచ్చని తెలియజేశారు. పొలాలను కౌలు సాగు చేసే రైతులందరూ కౌలు రైతు హక్కు పత్రాలను తీసుకోవాలని తద్వారా సాధారణ రైతుల లాగా కౌలు రైతులకు కూడా ప్రభుత్వం వారు అందించేటువంటి అన్ని పథకాలకు అర్హత పొందుతారని తెలియజేశారు. ఈ కౌలు రైతు హక్కు పత్రాల ద్వారా అన్నదాత సుఖీభవ, సబ్సిడీపై విత్తనాలు, ఈ పంట నమోదు వంటి ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని రైతులకు తెలియజేశారు. ఈ కౌలు పత్రాల వలన భూమిలో సాగు అయ్యేటువంటి పంటకు మాత్రమే కౌలుదారునకు 11 లేదా అంతకన్నా తక్కువ నెలల వ్యవధి వరకే హక్కు కలిగిస్తుందని, దీని వల్ల భూ యజమానికి వచ్చేటువంటి అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, ఇతర సబ్సిడీలలో ఎటువంటి మార్పు ఉండదని కాబట్టి భూ యజమానులు నిరభ్యంతరంగా కౌలుదారునకు కౌలు హక్కు పత్రాలను ఇచ్చేందుకు ముందుకు రావచ్చునని తెలియజేశారు. మనండల ఉద్యాన అధికారి వి.విశాల్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్, వెదురు పంటల సాగుపై రైతులకు అవగామన కల్పించారు. రైతులు తమ పొలాల్లో పండించిన పంటను నిల్వ చేసుకోవడానికి ప్యాక్ హౌస్లు, ఫార్మ్ పాండ్స్ వంటి పథకాలకు కూడా బడ్జెట్ కేటాయింపు చేశారని ఆసక్తి గల రైతులు తమ సమీపంలోని రైతు సేవా కేంద్రంలో సంప్రదించగలరని తెలియజేశారు. రైతులు తమ పొలాల గట్ల వెంబడి ఉన్న ఖాళీ ప్రదేశంలో కూడా కొబ్బరి, వెదురు వంటి మొక్కలను వేసుకోవచ్చని తద్వారా ఆ మొక్కల ద్వారా కూడా రైతుకు ఆదాయం కలుగుతుందని తెలియజేశారు. అలా మొక్కలను వేసుకోవాలని ఆసక్తి ఉన్న రైతులకు మొక్కల సంఖ్యతో సంబంధం లేకుండా వారు వేసుకునేటువంటి ఎన్ని మొక్కలకైనా ప్రభుత్వం నుంచి సబ్సిడీ ఇస్తున్నారని తెలియజేశారు. అలాగే ఉద్యాన శాఖలోని వివిధ రకాల పథకాల గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వీరేపల్లి, రామాయపట్నం వ్యవసాయ సహాయకులు చరిత, శ్రీదేవి, గ్రామంలోని రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు నీచం



**వింజమూరు, జులై 9, ప్రభాతవార్త :** కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్రెడ్డి వ్యాఖ్యలు అత్యంత నీచమని వింజమూరు మాజీ సొసైటీ ఛైర్మన్ జూపల్లి రాజారావు పేర్కొన్నారు. గురువారం స్థానిక జూపల్లి ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సేవ మూర్తులైన పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిలను అసభ్య పదజాలంతో మాట్లాడటం మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్రెడ్డికి భావ్యం కాదన్నారు. ఒక మహిళా ప్రజా ప్రతినిధిపై జుగుప్సా కరమైన మాట్లాడిన మాటలు మహిళా లోకానికి మాయని మచ్చగా నిలిచిపోతాదన్నారు. వేమిరెడ్డి దంపతులకు వస్తున్న ప్రజాధరణ చూసి ఓర్వలేక ఇలాంటి వ్యాక్యలు చేసి మహిళా లోకంతో పాటు సభ్యసమాజం చీకొట్టించుకునే విధంగా మాజీ ఎమ్మెల్యే తీరుందన్నారు. ప్రతినిత్యం వేమిరెడ్డి దంపతులు ఏదో ఒక ప్రాంతంలో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలు మనల్ని పొందుతుంటే ఇలాంటి మాటలు మాట్లాడడం తగదన్నారు. ఎంతో మంది వికలాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేసి వారి జీవితాలలో వేమిరెడ్డి దంపతులు వెలుగులు నింపారన్నారు. అలాంటి కుటుంబాన్ని మాట్లాడితే భవిష్యత్తులో ప్రజలే బుద్ది చెప్తారాన్నరు.

## జిల్లా కలెక్టర్కు వివోఏపై ఫిర్యాదు



**నెల్లూరు కలెక్టరేట్, జులై 9, ప్రభాతవార్త :** కలువాయి మండలం దాచూరు సంఘ బంధాలకు సంబంధించి తొలగించబడ్డ వివోఏ (విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్) తమను ఇబ్బందులకు గురి గురిచేస్తోందంటూ అక్కడి పొదుపు సంఘాల అధ్యక్ష కార్యదర్శులు గ్రామ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. బుధవారం నెల్లూరులోని డిఆర్డిఏ కార్యాలయంలో కలెక్టర్ను కలిసిన వారు ఈ మేరకు ఆయనకు లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేశారు. దాచూరులో రెండు సంఘ బంధాలు ఉండగా వాటికి చెందిన విఓఏలు ఆర్థికపరమైన లావాదేవీలు, అవకతవకలకు పాల్పడటంతో ఈసీ సభ్యులు సమావేశమై ఇద్దరిని తొలగించడం కొత్త వివోఏలను ఎన్నుకోవడం జరిగిందన్నారు. వివోఏగా తొలగించబడ్డ వీ వో ఏ జిల్లా అధికారులను మండల అధికారులను తప్పుదోవ పట్టిస్తూ సంఘ బంధాల అధ్యక్షుల వద్ద ఉండాల్సిన సంఘ బంధాలకు చెందిన చెక్కుబుక్కులు.. అకౌంట్ బుక్కులు.. తీర్మానం బుక్కులు ఉంచుకొని తమను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. ఆమె ఏపీఎ...సీసీ తదితరులను గౌరవం లేకుండా మాట్లాడటం వారి విధులకు ఆటంకం కలిగించడం చేస్తోందన్నారు. దీనిపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వారు ఈ సందర్భంగా కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు.

## మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం



**అల్లూరు,జులై 09 ప్రభాతవార్త:** అల్లూరు మండల పరిషత్ పరిషత్ కార్యాలయంలో బుధవారం 2023 –24 సంబంధించి పంచాయతీ పురోగతి సూచిక వెర్షన్ 2.0 ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు దర్శకుంట శశిరేఖ ఎంపీడీవో రజనీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎస్ ఐ ఆర్ డి. అబ్జర్వర్ మరియు ప్యాకల్టీ ప్రసాద్. జిల్లా ట్రైనర్ శివ ఆధ్వర్యంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు. డిజిటల్ అసిస్టెంట్లకు. లైన్ డిపార్ట్మెంట్ స్టాఫ్ సిబ్బందికి పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు. డిజిటల్ అసిస్టెంట్లు. సిబ్బంది పాల్గొన్నారు.

## ముక్కాల మోహిత్కృష్ణ సిఎలో ఉత్తీర్ణులైన సందర్బాన అభినందనలు



**కావలిరూరల్, జులై 9, ప్రభాతవార్త:** ఆర్యవైశ్య ప్రముఖులు ముక్కాల వేణుగోపాల్ మనుమడు ,నందగోపాల్ తనయుడు ముక్కాల మోహిత్కృష్ణ సిఎ కోర్సులో 22సంవత్సరాల చిన్నవయస్సులో ఉత్తీర్ణులైన సందర్బంగ భీమాస్కేఫ్ అధినేత సోమిశెట్టి సునీల్ కేక్ను కట్చేసి శాలువాతో సత్కరించారు. ఈసందర్బంగ మోహిత్కృష్ణ తండ్రి నందగోపాల్ సమక్షంలో తనయుడికి చిరు సత్కారం చేయడం సునీల్ మిత్ర బృందం సంతసం వ్యక్తంచేశారు. ఈసందర్బంగ పలువురు మాట్లాడారు. మోహిత్కృష్ణ పట్టుదలగ చదవడం తాతా య్య,తండ్రి క్రమశిక్షణలో మెలగడం చిన్న వయస్సులో కావలి పట్టణంలో ఎవరు సాధించలేనిది అతడు కఠోరశ్రమ ఫలితమన్నారు. మునుముందు ఎన్నో గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షిం చారు. ఈ కార్య క్రమంలో సునీల్ మిత్రబృందం మద్దుల నరశింహారావు, గుర్రం రవికుమార్, గుర్రం ప్రణవ్ తేజ, గాదంశెట్టి మారుతి, డాక్టర్ పాదర్తి నాగరాజు, బొగ్గవరపు సత్య, నల్లూరు మధు, పేరూరి సుమన్, దుగ్గిశెట్టి లక్ష్మణ్, అమరా హరి, వేమూలు సునీల్, నూనెమోహన్, జిఎస్టి శ్రీధర్, ఒరుగంటి బాబు, ఒరుగంటి నరశింహ తదితరులు పాల్గొని మోహిత్కృష్ణకు అభినందనలు తెలిపారు.

## కావలి మండలంలో పలు దుకాణాలు తనిఖీ



**కావలిరూరల్, జులై 9, ప్రభాతవార్త:** రాష్ట్ర డిజిపి ఆదేశాలమేరకు ఐజి,జిల్లా ఎస్పి ఉత్తర్వులమేరకు కావలి రూరల్ పోలీస్స్టేషన్ ఇన్స్పెక్టర్ జి రాజేశ్వరావు సూచనలతో బుధవారం కావలి రూరల్మండలంలోని పలు దుకాణాలను కావలి రూరల్ ఎస్ఐ తిరుమలరెడ్డి తనిఖీచేశారు. యువతను మాదకద్రవ్యాల ఊబిలోకి వించి వారి జీవితాన్ని అంధకారంలోకి నెడుతున్న మాదక ద్రవ్యాలు గంజాయి, పొగాకు, గుట్క, విక్రయ దారులపై చర్యలు తీసుకునేందుకు కోట్ప యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది, విద్యా సంస్థలకు 100మీటర్ల పరిదిలోవున్న దుకాణాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేయడం జరిగింది. కావలి మండలంలోని కాలేజీలు, హైస్కూల్లు, ప్రాదమిక పాఠశాలలు సమీపంలో వందమీటర్ల లోపల వున్న చిల్లరం గళ్ళు, బడ్డీకొట్లల యజమానులు ప్రభుత్వ నిషేదిత పొగాకు ఉత్పత్తులను అమ్మకూడదని అమ్మిన యడల అంగళ్ళ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఉత్వర్వులు జారీచేశారు. కావలి మండల లో పొగాకు ఉత్పత్తులను అమ్మినట్లయితే పోలీస్వారు తీసుకొను చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ రాజేశ్వర్రావు తెలిపారు.

## వైద్యాధికారిపై కలెక్టర్కి ఫిర్యాదు చేయండి : ఎంపిపి శిరీషారెడ్డి



**కలిగిరి, జులై 9, ప్రభాతవార్త;** కలిగిరి ప్రాథమిక వైద్య శాల దాక్టర్లపై జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేయాలని కలిగిరి మండల అధ్యక్షురాలు మెట్టుకూరు శిరీషారెడ్డి ఎంపిడిఓ ప్రత్యూషాను కోరారు. కలిగిరి మండల సర్వసబ్య సమావేశం బుధవారం ఉదయం 11.30లకు కలిగిరి ఎంపిడిఓ కార్యాలయంలో జరిగింది. ఈ కార్య క్రమానికి ఎంపిడిఓ ప్రత్యూష అధ్యక్షత వహించగా యంపిపి ముఖ్యఅతిధిగా హాజరైనారు. ఈ కార్యక్ర మానికి మండలంలోని అన్నిశాఖల అధికారులు, సర్పంచిలు, ప్రాదేశిక సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, జడ్పీ టీసి సభ్యులు పాల్గొనాల్సి ఉంది.అయితే గురువారం జరిగిన కార్యక్రమానికి అధికారులకానీ, ప్రజా ప్రతి నిదులుకానీ మొక్కుబడిగా హాజరై మండల సమావేశం జరిగిదనిపించారు.ఆశించిన స్థాయిలో సభ్యులు హాజరుకాలేదు. ఇది ఇలా ఉంటే కలిగిరి ప్రాథమిక వైద్య కేంద్రాన్ని 24గంటలు వైద్యశాలగా మార్చి అక్కడ ఇద్దరు డాక్టర్లను తగినంతమంది శిబ్బందిని ప్రభుత్వం సమకూర్చడం జరిగింది. అయితే గత మూడు సర్వ సబ్య సమావేశాలనుండి కలిగిరి వైద్యాదికారులు సమావేశాలకు హాజరుకాకుండా వారి సిబ్బందిని మాత్రమే సమావేశాలకు పంపుతున్నారని దీనివలన సమావేశంలో వివరించాల్సిన అంశాలను వైద్యాధికారి రానందు వలన ప్రజా ప్రతినిదులకు చేరవేయలేక పోతున్నామని యంపిపి ఆవేదన వ్యక్తం చేశారు.వైద్యశాలలో ఇద్దరు వైద్యాధికారులు ఉన్నా సమావేశాలకు దుమ్మాకొట్టడం ఏంటని యంపిపి ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేగా కుండా వైద్యాదికారి విదులకుసైతం సక్రమంగా హాజరుకావడంలేదనే ఆరోపణలు ఉన్నాయని యంపిపి మండిపడ్డారు. వైద్యాదికారులు విదులకు హాజరుకాకుండానే సంతకాలు చేసుకుంటున్నట్లు కూడా ఆరోపణలు ఉన్నాయన్నారు. ఇలాంటి అధికారిపై వెంటనే జిల్లా కలెక్టర్కు పిర్యాదు చేయాలంటూ యంపిడిఓకి తెలిపా రు. అదేవిదంగా సర్వసబ్య సమావేశానికి హాజరుకాని అధికారులపైకూడ చర్యలు తీసుకోవాలన్నారు. అనం తరం యంపిపి మాట్లాడుతూ ప్రస్తుతం వాతావణం చల్లగ ఉండి వర్షాలు పడుతున్నందున సీజనల్వాదులు రాకుండా అధికారులు గ్రామాలలో తిరగాలని, ప్రజలుకూడా ఇళ్లల్లో నీటిని నిలువ లేకుండా చూసు కోవాలన్నారు. రైతులకు సకాలంలో విత్తనాలు ఎరువులు అందజేయాలని వ్యవసా యాదికారులకు తెలియ జేశారు.

## గ్రామ పంచాయితీలలో మౌలిక వసతులపై శిక్షణా కార్యక్రమం



**రాపూరు, జులై9ప్రభాతవార్త :** గ్రామ పంచాయితీలలో మౌలిక వసతులను మెరుగుప రిచేం దుకు తీసుకోవాలసిన చర్యలపై ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని సచివాలయం సిబ్బందికి బుదవారం రాపూరు మండల ప్రజా పరిషత్ కార్యలయంలో నిర్వహించారు. యంపీపీ కుమ్మరిగుంట ప్రసన్న ఆధ్యక్షతన, జిల్లా ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలు చిగురుపాటి ప్రసన్న ముఖ్య అతిధిగా ఈ కార్యక్రమంలో పాల్గోని యంపీడీఓ మారెళ్ల భవాని,కార్యలయం పర్యవేక్షకుడు ధశరధ రామి రెడ్డిలతో కలసి ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జాతిపిత గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం యంపీడీఓ భవాని, మండల పంచాయితీ విస్తరణాధికారి బాలకృష్ణా రెడ్డి ఈ శిక్షణా కార్యక్రమం యెక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. ప్రతి ఒక్కరు గ్రామ పంచాయితీల అభివృద్ధికి సంబందించి ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వేలను ఎప్పటికప్పుడు పూర్తి చేసి పంచాయితీల పురోగతికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాపూరు పంచాయితీ కార్యదర్శి కవిత, మండల ప్రజా పరిషత్ సీనియర్ సహాయకుడు పి. చంద్రశేఖర్, సచివాలయం డిజిటల్ అసిస్టెంట్లు,కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వ్యవసాయ సహాయకులు,ఆరోగ్య కార్యర్తలు తదితరులున్నారు.

## పంచాయితీ పురోగతి సూచిక వర్షన్ 2..0 వర్షన్పై శిక్షణా కార్యక్రమం




**బుచ్చి జులై 9 ప్రభాతవార్త :** పంచాయితీ పురోగతి సూచికపై సచివాలయాల సిబ్బందికి స్దానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ నారాయణ రెడ్డి ఆద్వర్యంలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్లో భాగంగా శిక్షణా తరగతులు నిర్వహించారు. సీతారామపురం మండల స్దాయి అధికారులు డిజిటల్ అసిస్టెంట్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్కు, ఎఎన్ఎంలకు, పంచాయితీ కార్యదర్శులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా సచివాలయ వారిగా గ్రామల అభివృద్దిలో భాగంగా ప్రజలకు అందించాల్సిన అవసరాలు,గ్రామ సంస్దల పరిష్కారంపై చర్యలు జరిపారు. ఈకార్యక్రమానికి డిప్యూటి మండల పరిషత్ అభివృద్ది విజయకృష్ణ, చెల్లాయపాళెం సచివాలయం డిజిటల్ సహాయకులు ఎం.సతీష్కుమార్, శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపిపి మన్నె పల్లి శ్రీనివాసులు పాల్గోన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం ఇవ్వాలి



**చేజర్ల జులై 9 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లుగా గత కొనేళ్ళుగా విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వం పనికి తగ్గ కనీసం వేతనం ఇవ్వడం లేదని అంగన్వాడీ కార్యకర్తలు బుధవారం తహసిల్దారు కార్యాలయంలో వినతి పత్రం అందజే శారు.ఈ సందర్బంగా ఈ వినతి పత్రంలో అంగన్వాడీ కార్యకర్తలకు పనికి తగ్గ వేతనం 26 వేలు ఇవ్వాలని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. అర్హులైన అందరికి ఇళ్ళు మంజూరు చేయాలన్నారు.ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ యాప్లు ఎక్కువగా పట్టడం వల్ల పనిభారం తగ్గించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరుగుతున్న నేపద్యంలో సమ్మెలో పాల్గోంటున్నట్లు తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు,హెల్పర్లు పాల్గోన్నారు.

## పంచాయితీ పురోగతి సూచికపై శిక్షణ



**సీతారామపురం జులై 9 ప్రభాతవార్త :** పంచాయితీ పురోగతి సూచికపై సచివాలయాల సిబ్బందికి స్దానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ అప్పాజి ఆద్వర్యంలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్లో భాగంగా శిక్షణా తరగతులు నిర్వహించారు. సీతారామపురం మండల స్దాయి అధికారులు డిజిటల్ అసిస్టెంట్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్కు, ఎఎన్ఎంలకు, పంచాయితీ కార్యదర్శులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహంచారు. ఈ సందర్బంగా సచివాలయ వారిగా గ్రామల అభివృద్దిలో భాగంగాప్రజలకు అందించాల్సిన అవసరాలు,గ్రామ సంస్దల పరిష్కారంపై చర్యలు జరిపారు. ఈకార్యక్రమంలో ఆర్డబ్ల్యూస్ ఏఇ హనిమీస్సీ,హౌసింగ్ ఏఇ రామకృష్ణా,ఎంఇఒ మస్తాన్ వలి, ఏవిఒ శ్యామలాదేవి, తదితరులు పాల్గోన్నారు.

## పాతపాడులో పొలం పిలుస్తోంది




**చేజర్ల జులై 9 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని పాతపాడు, చేజర్లలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం మండల వ్యవసాయశాఖాధికారి పి. హిమబిందు ఆద్వర్యంలో నిర్వహించారు. అనంతరం హిమబిందు మాట్లాడుతు రైతులు సాగు చేసుకుంటున్న పంట పొలాలకు పంట నమోదు చేసుకోవలసిందిగా తెలిపారు. అదే విధంగా పంటకు క్రాప్ ఇన్సూరెన్స్ చేసుకోవాలని కోరారు. అన్నదాత సుఖీ భవ పథకానికి అర్హులైన ఉండి జాబితాలో పేరు లేకపోతే పట్టాదారు పాసుపుస్తకానికి ఆధార్ కార్డు లింకు చేసుకోవాలన్నారు. రైతు సేవా కేంద్రంలో జులై 13 వ తేది వరకు పొడిగించారని తెలిపారు. ఈకార్యక్రమంలో రైతులు వ్యవసాయశాఖ అధికారులు సుజాత,మమతా,కౌసల్య, పాల్గోన్నారు

# ఘనంగా షిరిడీ సాయి నాధునికి పూజలు





**కోవూరు జూలై 9 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయిబాబా మందిరంలో 23వ గురుపూర్ణిమ సప్తాహ మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నా యి. బుధవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, శ్రీ సాయి సహస్ర నామార్చన కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఉభయకర్తలుగా యనమల గోపి జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని సంధ్య, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. అనంతరం సాయినామ సంకీర్తనలు సత్సంగాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రసాద వితరణ చేపట్టారు. ఆలయ వ్యవస్థాపకురాలు పచ్చిపాల సుజాత, ఫౌండర్ ట్రస్టీ పచ్చిపాల గోపాల్‌రెడ్డి, ధర్మకర్తలు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, రుత్వికులు జగదీష్ స్వామి పద్మనాభస్వామి, శేఖర్ స్వామి, భక్తులు ఉన్నారు.

# ఆకట్టుకున్న భారీ ర్యాలీ




**కోవూరు జూలై 9 ప్రభాతవార్త :** దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ మండల కమిటీ, సీపీఎం, జిల్లా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మెలో భాగంగా స్థానిక బజార్ సెంటర్ నుంచి తాలూకా కార్యాలయం వరకు భారీ ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక వర్గంపై బానిసత్వం రుద్దడానికి కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్స్ తెచ్చిందన్నారు. ఈ లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు జులై 9న దేశవ్యాప్త సమ్మె చేయాలని నిర్ణయించారు. రహదారి పొడుగునా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఈ ర్యాలీ కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నేతలు శేషయ్య, బుజ్జయ్య, విజయకుమార్, సుజాతమ్మ, హరి, ఎస్‌కేబాబు, పెద్దబ్బయ్య, అఫ్రోజ్, సుబ్బారావు, రమేష్, చాన్‌బాషా, తదితరులు ఉన్నారు.

**డాక్యుమెంట్లు పోయినవి**
నా క్లైంట్ అయిన , చిత్తూరు నాగ లత శ్రీ తండ్రి శ్రీనివాసులు, బాలాజీ స్ట్రీట్ వెంగళరావు నగర్, కావలి, SPSR నెల్లూరు జిల్లా. నా క్లయింట్కు సంబంధించిన ఒరిజినల్ రిజిస్టరు డాక్యుమెంటు నెంబర్ 6659/1984, 1-07-2025 తేదీన పోలీస్ కాలనీలోని జెరాక్స్ షాపు నుండి తీసుకొని పోవుచుండగా మార్గమధ్యంలో జారిపడిపోయినవి. ఈ ఒరిజినల్ రిజిస్టరు డాక్యుమెంట్లు ఎవ్వరికైనా దొరికినయెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలిపి తగిన పారితోషికం పొందగలరు.
**S.వెంకటరమణయ్య**, M.A(lit)
నోటరీ & అడ్వకేట్ నెల్లూరు జిల్లా.
Cell: 9704895524

## నెల్లూరు రెడ్‌క్రాస్‌కు ఉత్తమ జిల్లా శాఖ అవార్డు



**నెల్లూరు, జులై 9, ప్రభాతవార్త–** వైద్యం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర వార్షిక సర్వసభ్య సమావేశం జరిగింది. ఇందులో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లా శాఖ నుంచి చైర్మన్ వాకాటి విజయ్ కుమార్‌రెడ్డి, వైస్ చైర్మన్ సీహెచ్ జనార్ధన్‌రాజు, మాజీ చైర్మన్ ఏవీ సుబ్రహ్మణ్యం, సభ్యులు మునగా వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లా శాఖకు అవార్డులను ప్రధానం చేశారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రెడ్ క్రాస్ శాఖకు ఉత్తమ జిల్లా శాఖ అవార్డును అందజేశారు. జిల్లా శాఖ చైర్మన్ వాకాటి విజయకుమార్‌రెడ్డి, వైస్ చైర్మన్ చమర్తి జనార్ధన్ రాజుకు ఈ అవార్డును ప్రధానం చేశారు. అనంతరం నెల్లూరు జిల్లా శాఖలో అనేక కార్యక్రమాలలో సేవలందించిన మాజీ చైర్మన్ డాక్టర్ ఏవీ సుబ్రహ్మణ్యంకు సేవ అవార్డును, మునగా వరలక్ష్మీకి గోల్డ్ మెడల్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ బహుకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, రెడ్ క్రాస్ నెల్లూరు జిల్లా శాఖ చేస్తున్న సేవలను కొనియాడారు. అలాగే రెడ్ క్రాస్ స్టేట్ చైర్మన్ వైడి రామారావు, స్టేట్ జనరల్ సెక్రటరీ ఏకే ఫరీదా విశ్రాంత ఐఏఎస్, రాష్ట్రంలో నెల్లూరు జిల్లా రెడ్ క్రాస్ చేస్తున్న సేవలను గురించి గవర్నర్‌కి వివరించారు. భారతదేశంలో నెల్లూరు జిల్లా రెడ్ క్రాస్ అత్యధిక సేవలు నిర్వహిస్తుందని గవర్నర్ అబ్దుల్ నజీర్‌కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యులు డాకారపు రవిప్రకాష్, నెల్లూరు జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యులు దాసరి రాజేంద్ర ప్రసాద్, కలికి శ్రీహరిరెడ్డి పాల్గొన్నారు.

## పాఠశాలలకు అందని మధ్యాహ్నబోజనపథకం బియ్యం ఆవేదనలో ఉపాధ్యాయులు

**వలేటివారిపాలెం జూలై 9, ప్రభాతవార్త :** మండలంలోని పాఠశాలలకు మధ్యాహ్నభోజనపథకం బియ్యం సకాలంలో అందడం లేదు. దీంతో పలువురు ఉపాధ్యాయులు ఆవేదన చెందుతున్నారు.గతంలో బియ్యంను పాఠశాలల వద్దకు చేర్చేవారు. తాజాగా సరఫరాదారులు కొన్ని స్కూలు స్ను ఎంపిక చేసుకొని ఆ స్కూల్సులో బియ్యంను అన్‌లోడ్ చేసు_్తన్నారు. దీంతో అక్కడ నుంచి సంబందించిన పాఠశాలలకు చేరాలంటే రవాణా చార్జీలు, కూలీలు చెల్లించాల్సి వస్తుంది. దీంతో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతు న్నారు .ఉదాహరణకు పశ్చిమ ప్రాంతానికి చెందిన అన్ని పాఠశాలలకు చెందిన బియ్యంను చుండి మోడల్ స్కూల్లో అన్‌లోడ్ చేస్తున్నారు.అక్కడ నుంచి పోలినేనిచెరువు, మాలకొండ,అయ్యవారిపల్లె, లింగపాలెం, కాకర్లపాలెం, గరుగుపాలెం,అంకభూపాలపురం,రోళ్లపాడు తదితర పాఠశాలలకు చేరాల్సి ఉంది .అదేవిధంగ పోకూరు, నలదలపూరు శాఖవరం తదితర స్కూల్సులో బ్యియంను అన్‌లోడ్ చేస్తున్నారు. ఆ యా కేంద్రాలనుంచ సంబందిత స్కూళ్ల సుమారు 5 నుంచి 15 కి.మీ కి పైగా దూరంలో ఉంటాయి. పైగా ఒక్కొక్క సూ ్కలుకి సుమారు 5,6బస్తాల దాకా ఉంటాయి.వీటిని సంబందిత పాఠశాలలకు చేర్చాలంటే అయ్యే రవాణా ఖర్చులు, కూలీ ఖర్చులు చెల్లించాల్సి రావడం,ఈ పనులులో ఉపాధ్యాయులు నిమగ్న మైతే విద్యాబోధనకు ఆటంకం కలగడం తదితర సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.పైగా మహిళా టీచర్లకు,దివ్యాంగ టీచర్లకు, వయోవృద్ధులకు ఇది చాలా ఇబ్బందిగా ఉంటుంది.గత రెండు నెలలుగా సమస్య నెలకొన్న సంబందిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ విషయమై యూటీఎఫ్ నేతలు ముతకని హనుమం తరావు, మన్నం మాధవరావులు మాట్లాడుతూ పాఠశాలలకు చెందిన బియ్యంను ఆయా పాఠశాలలకు చేర్చాలని సూచించారు. లేకుంటే పలు సమస్యలు ఉత్పన్నమవుతాయని సూచించారు.

## సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక సంఘాల ర్యాలీ



**అల్లూరు,జులై 9 ప్రభాతవార్త:** సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం అల్లూరు సిఐటియు కార్యాలయం నుండి పాత బస్టాండ్. తహసీల్దార్ కార్యాలయం వరకు ఆశా వర్కర్లు. అంగన్వాడీలు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి అనంతరం డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షురాలు కే. విజయలక్ష్మీ కార్యదర్శి ఎస్.కె. రషీద్. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు కర్షకులకు హాని కలిగించే కార్మిక చట్టాలను కాలరాస్తూ ముందుకు తీసుకొస్తున్న లేబర్ కోడ్ లను రద్దు చేయాలని. స్కీమ్ వర్కర్స్ కు 26000 వేతనం ఇవ్వాలని. రవాణా రంగానికి హానికరమైన జీవో నెంబర్ 21 ను రద్దు చేయాలని. ఆప్కాసు రద్దు చేయాలని వంటి తదితర ముఖ్య డిమాండ్లతో ఆల్ ఇండియా కమిటీ పిలుపుమేరకు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిరసన చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలపాటి వెంకయ్య. అంగన్వాడి మండల కార్యదర్శి వెంకటరమణమ్మ. సుభాషిని. సౌజన్య. కె.వి. రవణమ్మ. రాధ. ప్యారిజన్. ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు కే. సుగుణమ్మ, విజయమ్మ, మనోజ ,మైధిలి ,రమ,ప్రశాంతి,రాధ అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిలిండర్‌పేలి పూరిల్లు దగ్దం...తప్పిన ప్రమాదం



**జలదంకి,జులై9,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన జలదంకి గిరిజన కాలనీలో బుధవారం రాత్రి పూరింట్లో సిలిండర్ పేలి గూడిసె దగ్గమైంది.ఒక్కసారిగ ఇంట్లోనుంచి మంటలు ఎగిసిపడడంతోకాలనీవాసులు భయబ్రాంతులకు గురయ్యారు.ఏంజరిగిందో తెలియక ఆందోళన చెందారు.కాలనీవాసుల కదనం మేరకు కాలనీలో నివాసముంటున్న పోటూరి శివ కుటుంభం వేరేగ్రామానకివెళ్ళారు.అయితే రాత్రివేళ ఉన్నట్లుండి ఇంటిలో మంటలు చెలరేగాయి .దీంతో కరంటు సరఫరా నిలిచిన వేళ అందరు హాహాకారాలు చేశారు.కాలని వాసులందరు ఏకమై ఎలాగోల మంటలనుఅదు పుచేశారు. గాడాంధకారంలో పూరిల్లుదగ్ధమైన నేపధ్యంలో కొందరు ఇంట్లోకి వెళ్ళి పరిశీలించగ సిలిండర్ పేలివుంది.దీంతో గుండెలు బాదుకున్నారు.ఈసంఘటనతో ఊరంతా ఒక్కసారిగ ఉలిక్కిపడింది.రాత్రిసమయంలో ఎక్కడ ఏంది వంటి వివరాల సేకరణలో పడ్డారు.కావలి అగ్నిమాపక సిబ్బందికి సమాచార మచ్చారు.కాగా తహసిల్‌దార్ కార్యాలయానకి అతిసమీపంలో సంఘటన జరగడంగమనార్హం.పాపం ఇంటి యజమాని శివ సర్వస్వం కోల్పోయాడని కాలనీవాసులు విచారం వ్యక్తంచేశారు.

## టిడిపి కార్యకర్త మృతికి నేతల సంతాపం



**పంగిలి(రాపూరు),జులై9ప్రభాతవార్త :** రాపూరు మండలంలోని పంగిలి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త నంద్యాల కోటేశ్వర రావు మృతి చెందడం పట్ల రాపూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సంతాపం తెలిపారు. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు వారు బుధవారం పంగిలి గ్రామానికి చేరుకోని ఆయన మృత దేహాన్ని దర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి పార్టీ అండగా వుంటుందని వారి కుటుంబసభ్యులకు ధైర్యం తెలిపారు. అనంతరం కోటేశ్వర రావు కుటుంబసభ్యులకుతిక్కమనేని ప్రసాద్ చౌదరి రూ.10వేల అర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాపూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి నువ్వుల శివరామకృష్ణ, రాష్ట టిడిపి ఎస్‌సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరి పచ్చిగళ్ళ రత్నయ్య,నరేష్ పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, పంగిలి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులున్నారు.

## క్రొత్తసెల్‌ఫోన్‌లైన ఇవ్వండి లేదా యాప్‌లైన తొలగించండి : సార్వత్రిక సమ్మెలో అంగన్‌వాడీల డిమాండ్



**జలదంకి,జులై9,ప్రభాతవార్త :** పనిభారంతో అల్లాడిపోతున్నాం,యాప్‌ల గందరగోళంతో వేగలేక చస్తున్నాం,అటు చిన్నారులకు చదువులు చెప్పేమా,ఈఅడ్డగోలు పనులు చేసేమ ఏదని చేయమంటారనిఅంగన్‌వాడి టీచర్లు ఆక్రోషం వ్యక్తం చేశారు.దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగ బుధవారం మండలకేంద్రమైన జలదంకికి పెద్ద సంఖ్యలో ఆంగన్‌వాడి వర్కర్లు,ఆయాలు తరలి వచ్చారు.స్థానిక సురే చెంచురెడ్డి భవన్‌లో వ్యవసాయ కార్మికసంఘం,సిఐటియు నేతలతో సమా వేశమయ్యారు.అనంతరం అక్కడినుంచి ఆర్‌టిసి బస్టాండ్ సెంటర్‌కు ప్రదర్శనగ వెళ్ళారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలవ్యతిరేక నినాదాలు చేశారు.కెయు రోడ్ వెంబటి తహసిల్‌దార్ కార్యాలయానికి చేరుకున్నారు. ఎర్రజెండాల రెపరెపల మధ్య కదంతొక్కారు.సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. 4కోడ్ రద్దు,కార్మికులందరికి కనీసవేతనం అమలు,స్కీము వర్కర్లందరిని ప్రభుత్వ ఉద్యోగులుగ గుర్తించాలని నినదించారు.కాంట్రాక్టు,అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు,కార్మికులకు సమాన ఎనికి సమాన వేతనంఇవ్వాలని కోరారు.అంగన్‌వాడి,ఆశా,పంచాయతి,ఇతర అసంగటితరంగ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని అన్నారు.ఈసందర్బంగ నేతలు టి మాల్యాద్రి,రావి,మాల్యాద్రి,గడ్డం మాల్యాద్రి,మేలంగి అంతోని,మౌనిక తదితరులు ప్రభుత్వం అనుసరిస్తున్న విదానాలపై ఎలుగెత్తారు.దేశంలో మోది ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాలకోసం కార్మిక వ్యతిరేక లేబర్‌కోడక్స్ తెచ్చిందని విమర్శించారు. వీటిని రద్దుచేయాలని డిమాండ్ చేశారు.లేబర్‌కోడ్స్‌లను ఎందుకు వ్యతిరేకిస్తున్నామో విపులంగ తెలియజేశారు.వీటన్నింటిని సాదించుకోవాలంటే ఐక్యపోరాటాలు అవసరమని పిలుపునిచ్చారు.సంఘటిత మౌతాము,న్యాయమైన కోర్కెలను సాదించుకుంటామని ప్రతినబూనారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్‌దార్ ప్రమీలకు అందజేశారు. ఉన్నతాదికారులకు తెలియజేయాలని వేడుకున్నారు.ఈకార్యక్రమంలో అంగన్‌వాడి లీడర్స్ తిరుపతమ్మ,మౌనిక,సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ ఎన్నికకు నోటిఫికేషన్



**వింజమూరు, జులై 9, ప్రభాతవార్త :** వింజమూరు మేజర్ పంచాయతీ ఉప ఎన్నిక ఈనెల 16వ తేదీన నిర్వహిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గతంలో వింజమూరు ఉప సర్పంచ్‌గా ఉన్న మిడదాల జయలక్ష్మీ తన వ్యక్తిగత కారణాలతో రాజీనామా సమర్పించిన నేపధ్యంలో ఉప సర్పంచ్ ఎన్నిక అనివార్యమైంది అన్నారు. అందులో భాగంగా ఈనెల 12వ తేదీన ప్రత్యేక సమావేశం నిర్వహించి 16వ తేదీన ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించడం జరుగుతుందన్నారు.

## పంచాయతీ పురోగతి శిక్షణ



**వింజమూరు, జులై 9, ప్రభాతవార్త :** వింజమూరు మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో పంచాయతీ పురోగతి శిక్షణ కార్యక్రమం ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా గాంధీజీ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఈవోపీఆర్డీ గోపి శ్రీనివాస్ మాట్లాడుతూ పంచా యతీ కార్యదర్శులను ఇంజనీరింగ్ అసిస్టెంట్లను, డిజిటల్ అసిస్టెంట్లను, ఏఎన్ఎంలను ఇతర శాఖల అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీ నుండి శాఖాపరమైన 11 అంశాలను నివేదిక తయారు చేసి ఆన్‌లైన్లో నమోదు చేయాలన్నారు. నివేదికల ఆధారంగా ప్రభుత్వ ర్యాంకులను ఇవ్వడం జరుగు తుందన్నారు. అలాగే తొమ్మిది రకాల సూచికలపై నివేదికలను తయారు చేయాల్సిందిగా చెప్పారు. పేదరికం లేని మెరుగైన జీవనోపాధి పంచాయతీగా తయారు చేయాలని ఆరోగ్యకరమైన పంచా యతీ, బాలిక స్నేహ పూర్వక పంచాయతీ, నీరు సమృద్ధి పంచాయతీ, స్వయం సమృద్ధి మౌలిక సదుపా యాలు పంచాయతీగా, సామాజిక న్యాయం, సామాజిక భద్రత సుపరిపాలన కలిగిన పంచాయతీగా తీర్చిది ద్దేందుకు నివేదిక ఉండాలన్నారు. ప్రతి సంవత్సరం ఒక అంశంలో తీసుకొని పూర్తి స్థాయిలో చేయా ల్సిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ అధికారులు తదితరులు పాల్గొ న్నారు.

## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



**వింజమూరు, జులై 9, ప్రభాతవార్త :** వింజమూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు తమ సమస్యల పరిష్కారించాలని బుధ వారం తహ శీల్దార్ కార్యాల యంఎదుట నిరసన వ్యక్తం చేశా రు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ చట్టా లను నాలుగు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశా రు. తమకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. జీవో నెంబరు 8 ని మార్పు చేయాలని పెన్షన్లు, పీఎఫ్, ఈఎస్ఐలు అమలు చేయాలన్నారు. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలన్నారు. అంగన్‌వాడీలో కూడా వేసవి సెలవులు ప్రకటించాలని కోరారు. యాప్‌లు భారం తగ్గించాలని అన్నారు. అనంతరం తహశీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ నాయకులు శ్రీదేవి శారద, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెలో అంగన్‌వాడీలు



**వలేటివారిపాలెం జూలై 9, ప్రభాతవార్త :** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో బాగంగా బుధ వారం వలేటివారిపాలెంలో సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. కేంద్రకార్మిక సంఘాల పిలుపు మేరకు మండలంలో సమ్మె చేశారు. స్దానిక తహసిల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్‌సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నేత కుమార్ మాట్లాడుతూ కార్మికులుకు వ్యతిరేకంగా కార్మికచట్టాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనాలు, పనిబారం పెంచడం దారుణమన్నారు.పలు కార్మిక వ్యతిరేక కార్యక్రమాలను వివరించారు.ఆక్షేపించారు. లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని, కనీసవేతనాలు చెల్లించాలని, అధిక ధరలు తగ్గించాలని,అంగన్‌వాడీ సిబ్బందికి పనిగంటలు తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నేతలు దువ్వూరి జాన్, వరలక్ష్మి, రాధ, జయలక్ష్మి, అరుణ, చెంచులక్ష్మి,సంపూర్ణ, భారతి, నూర ్జహాన్, ఆదిలక్ష్మి, కోటేశ్వరి,ల క్ష్మిరాజ్యం, పద్మ, చంద్రకుమారి,సతీష్ ఆదెమమ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రానకి వాటర్ వితరణ చేసిన కాగ్రెస్‌పార్టి ఇన్‌చార్జ్ కళ్యాణ్

**కావలిరూరల్,జులై9,ప్రభాతవార్త:**అభ్యుదయ చారిటబుల్‌ట్రస్ట్ అధ్యక్షుడు పఠాన్ ఖాదర్‌బాష ఆద్వర్యంలో కావలి తుమ్మలపెంట రోడ్‌లోని మున్సిపల్ పాఠశాల ఎదురుగ ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ చలివేంద్రం 102 రోజులు పూర్తిచేసుకున్న సందర్బంగ కావలి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టి ఇన్‌చర్జ్ పొదలకూరి కళ్యాణ్ 3రోజులకు సంబందించిన మినరల్ వాటర్‌ను వితరణ చేశారు.ఈసందర్బంగ కళ్యాణ్ మాట్లాడారు. అభ్యుదయ చారిటబుల్‌ట్రస్ట్ అద్యక్షుడు పఠాన్ ఖాదర్‌బాష ప్రజలు,విద్యార్థులు,పాదచారుల దాహార్తిని తీర్చడానికి గత వందరోజులకుపైగ చలివేంద్రం ఏర్పాటుచేయడం సంతోషకరమన్నారు.తన వంతు సహాయంగ మూడు రోజులపాటు చలివేంద్రానికి మినరల్ వాటర్‌ను అందజేశామని చెప్పారు.ఈసందర్బంగ ఖాదర్‌బాషాను అభినందించారు.ఖాదర్ భాష మాట్లాడుతు మూడు రోజులపాటు చలివేంద్రానికి వాటర్‌ను సమకూర్చిన కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## కేంద్రం తెచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి




**సైదాపురం, జులై 9, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మికులకు తీవ్ర నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా మండల కేంద్రమైన సైదాపురంలో ఐఎఫ్‌టీయు ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు డీపీ పోలయ్య ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా సవరణ చేసి కార్మికుల హక్కులను కాలరాసిందని విమర్శించారు. దేశంలో సంఘటిత అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులకు అంతంత మాత్రం ఉన్న హక్కులకు భంగం కలిగిస్తూ కార్పొరేట్ శక్తులకు, పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా కార్మిక చట్టాలను కేంద్రం సవరణ చేసిందని ఆరోపించారు. వెంటనే లేబర్ కోడ్‌లను రుద్ద చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయు జిల్లా నాయకులు కే.చంగలరావు, నాయకులు నవ కోటి, శ్రీనివాసులు, వెంకటరమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త నుంచి సంపద కేంద్రాలను మరింత అభివృద్ధి చేయాలి



**కోవూరు జూలై 9 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో ఐదు పంచాయతీల్లో చెత్త నుంచి సంపద కేంద్రాలు ఉన్నాయని, వాటిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేలా సంబందిత పంచాయతీ కార్యదర్శులు తగు చొరవ తీసుకోవాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు పంచాయతీలో జరుగుతున్న పారిశుధ్య పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రజలు కూడా చెత్తా చెదారాలను ఎక్కడంటే అక్కడ పడవేయకుండా మీ ఇంటికి వచ్చే గ్రీన్ అంబా సిడర్లకు తడి చెత్త, పొడి చెత్త రూపంలో అందజేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన ఐవీఆర్ఎస్ సర్వేపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

## ప్రతి రైతు తమ భూమిని ఆధార్ అనుసంధానం చేసుకోవాలి




**కోవూరు జూలై 9 ప్రభాతవార్త :** కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ నిధులు జమ కావాలంటే ప్రతి రైతు తమ భూమిని ఆధార్‌కు అనుసంధానం చేసుకోవాలని మండల వ్యవసాయధికారిణి టి. రజని తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు, చెర్లోపాలెం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ శాఖ సలహాలు సూచనలు పాటించడమే కాకుండా ఎరువులు, నీటి యాజమాన్యం పద్దతులను తప్పక పాటించాలన్నారు. అన్నదాత సుకీభవ పథకానికి రిజెక్ట్ అయిన రైతుల వివరాలను సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రైతులు వాటిని పరిశీలించి ఎందుకు అనర్హులు అయ్యారో అనే విషయాలను పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. అవసరమైతే వాటిని సరి చేసుకుని గ్రీవెన్స్ నందు వివరాలను పొందు పరచాలన్నారు. ప్రతి రైతు తమ గ్రామాల్లో ఉన్న గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి అన్నదాత సుకీభవ పోర్టల్‌లో తమ వివరాలను పొందు పరచుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు శిరీష, మెహర్నిసా, రైతులు ఉన్నారు.

## సమస్యల పరిష్కారం చేయాలని తహసీల్దార్‌కు వినతి



**కోవూరు జూలై 9 ప్రభాతవార్త :** కోవూరు తహసీల్దార్ కార్యాలయ వద్ద రైతులు, భవన నిర్మాణ కార్మికులు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన కార్యక్రమం బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల జిల్లా కన్వీనర్ మావిళ్లపల్లి మోహన్‌రావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికులు,కర్షకులు,ఉద్యోగులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సార్వత్రిక సమ్మెలో భాగంగా ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.ప్రతి కార్మికునికి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం అందించాలన్నారు. ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా, సంక్షేమ నిధి ఏర్పాటు,పదవీ విరమణ బెనిఫిట్స్ చెల్లించాలన్నారు. అనంతరం తహసీల్దార్ సీహెచ్ సుబ్బ య్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నేతలు శేషయ్య, బుజ్జయ్య, విజయకు మార్, సుజాతమ్మ, హరి, ఎస్‌కేబాబు, పెద్దబ్బయ్య,అఫ్రోజ్,సుబ్బారావు,రమేష్,చాన్‌బాషా, తదిత రులు ఉన్నారు.

## బీఎల్‌వోలు ప్రతి ఇంటిని సందర్శించాలి



**కోవూరు జూలై 9 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన బూత్ లెవల్ అధికారులకు ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం బూత్ లెవల్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బీఎల్‌వో వారి వారికి కేటాయించిన బూత్ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి వెళ్లి ఆ ఇంట్లో ఎంతమంది ఓటర్లు ఉంటే ఆ వివరాలు ఉన్న ప్రొఫార్మాను వారికి అందజేయాలన్నారు. ఆ ప్రొఫార్మాకు సంబంధించి మార్పులు, చేర్పులు, తొలగింపులు ఉన్నట్లయితే వాటికి సంబంధిచిన ఆధారాలతో వాటిని తొలగిచాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఏఎస్‌వో రామ్మోహన్‌రావు బీఎల్‌వోలకు చేపట్టవలసిన పలు విషయాలపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ప్రతి బీఎల్‌వో ప్రతి ఇంటిని సంప్రదించాల్సిన అవసరం ఉందని, దానికి సంబంధించిన విషయాలపై వారికి అవగాహన కల్పించేలా చర్యలు తీసుకున్నారు.










## పంచాయతీల పురోగతిపై శిక్షణా కార్యక్రమం



**సైదాపురం, జులై 9, ప్రభాతవార్త** స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సీహెచ్ రవీంద్రబాబు ఆధ్వర్యంలో గ్రామ, పంచాయతీల పురోగతి, సూచిక 2.0 పై మండల స్థాయి అధికారులకు, సచివాలయ సిబ్బందికి పంచాయతీ కార్యదర్శులకు బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను 2030 నాటికి సాధించాలన్న లక్ష్యంతో ఈ పంచాయతీల పురోగతిని రూపొందించడానికి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. తొమ్మిది అంశాల ఆధారంగా ఈ పురోగతి నిర్వహించడం జరుగుతుందని, తద్వారా గ్రామ పంచాయతీకి గ్రేడ్‌లు ఇచ్చి వీటి ఆధారంగా జాతీయ స్థాయిలో ఉత్తమ పంచాయతీలను ఎంపిక చేసి నగదు ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుందని ఎంపీడీఓ రవీంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు చిత్తలూరి పోలయ్య, మండల వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి, ఏవో మురళి, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



**కోవూరు జులై 9 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలో సదరన్ చానెల్ కాలువ పనులు గత సంవత్సర కాలంగా అసంపూర్తిగా ఉన్న విషయాన్ని పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారని, వెంటనే దీనికి సంబంధించి ఇరిగేషన్, రైల్వే , నేషనల్ హైవే అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. స్థానిక సదరన్ చానెల్ కాలువ పనులను పార్లమెంట్ సభ్యులతో కలిసి బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సదరన్ చానెల్ పనులు ఆశించిన మేర సక్రమంగా లేవని, దీంతో ఆ చానెల్ పనులను రైతులు ఆపివేశారన్నారు. ఈ నేపథ్యంలో పార్లమెంట్ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి మూడు శాఖల మధ్య సమన్వయం చేసి నెల రోజుల్లోగా ఈ పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారన్నారు. ఇందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. చేపట్టే పనులను నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ సదరన్ చానెల్ పరిధిలో 8వేల ఎకరాల ఆయకట్టు ఉందని వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ పనులను చేపట్టాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఇరిగేషన్ , నేషనల్ హైవే అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, జొన్నవాడ ఉత్సవ కమిటీ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, ఇరిగేషన్ డీఈ పెంచలయ్య, ఏఈ శ్రీనివాసులు, తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, పార్టీ నేతలు జెట్టి మదన్‌రెడ్డి, సీహెచ్ పెంచలయ్య, జి. వెంకయ్య, డి. శ్రీనివాసులు నాయుడు, విన్నకోట రాధాకృష్ణ, బాల రవి, శ్రీనివాసులు, రమేష్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు సునీల్‌రెడ్డి, నాగరాజు, విజయకుమార్, వేగూరు సర్పంచ్ అమరావతి, కోవూరు నీటి సంఘం అధ్యక్షుడు అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, జహంగీర్, మసూద్, దండి సతీష్, తదితరులు ఉన్నారు.

## అనధికార లేవుట్‌లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు



**బుచ్చి జులై 9 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెం మండలంలోని పెనుబల్లి గ్రామ పంచాయితీలోని పెనుబల్లి గ్రామంలో అనధికారంగా వేసిన లేవుట్‌పై మండల ఎన్‌ఫోర్స్ మెంట్ కమీటి సభ్యుల సమ క్షంలో సర్వే నెంబర్ 426-ఎ2బి, 427- ఎలో విస్తీరణంలో 8.45 సెంట్లలో వేసి న లేవుట్‌ను పరిశీలించారు. నుడా అనుమతులు లేకుండా,డిటిసిపి అనుమతులు లేనందున వైస్ చైర్మన్, నెల్లూరుడవలప్‌మెంట్ అథారిటీ వారి ఆదేశాల మేర అనధికార లేవుట్ నందు సైడు కాలువలను, హద్దు రాళ్ళను, అధికారులు తొలించారు. అనధికారలేవుట్ నందు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఎన్ పోర్స్ కమీటి సభ్యులు గా ఎంపిడిఒ నారాయణరెడ్డి, డిప్యూటి తహసిల్దారు బాగ్యలక్ష్మీ,నుడా ఎపిఒ,పంచా యితీ కార్యదర్శి పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఆగ్రోస్ అభివృద్ధిపై మాలేపాటి సమీక్ష



**కావలి రూరల్,జులై 9ప్రభా తవార్త** రాష్టంలోని అన్ని జిల్లాల ఆగ్రోస్ అభివృద్ధిపై బుధవారం తాడేపల్లిలో లోని రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ కార్యలయంలో కార్పోరేషన్ చైర్మన్ మాలేపాటి సుబ్బా నాయుడు సమీక్ష నిర్వహించా రు. ఈ సమీక్షలో అన్ని జిల్లాల లో ఆగ్రోస్ అభివృద్ధికి తీసు కో వాలసిన చర్యలపై జిల్లాల వా రిగా మేనెజర్లతో సమీక్ష నిర్వహించి,ఆగ్రోస్ బలోపేతానికి తీసుకోవలసిన చర్యలపై సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ రాష్ట వైస్ చైర్మన్ ఎం.డి.ఎస్ డిల్లీ రావు, జనరల్ మేనేజర్ రాజమోహన్, మేనేజర్ హెచ్,కుర్మారావు, పలు జిల్లాల మేనేజర్లు పాల్తోన్నారు

## సూపర్‌సిక్స్ పథకాల పేరుతో ప్రజలను మోసం చేసిన కూటమి



కావలి రూరల్, జులై 9ప్రభాతవార్త సూపర్‌సిక్స్ పథకాల పేరుతో రాష్టంలోని ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేసినట్లు కావలి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆరోపించారు. బాబు షూరిటీ మోసంగ్యారెంటి కార్యక్రమంలో బాగంగా నియోజకవర్గం స్థాయి సమావేశంలో ఆయన బుధవారం మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రజలను అబద్ధపు హామీలతో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు దారుణంగా మోసం చేశరన్నారు. హామీలపై ఎవరైనా ప్రశిస్తే రెడ్ బుక్ రాజ్యం గం పేరుతో కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు.ప్రజలను వెన్నుపోటు పొడవడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్యాని ఆరోపించారు. ఏడాది చంద్రబాబు పాలనపై ప్రజలు విసిగి పోయారని, జగన్‌మోహన్ రెడ్డి పర్యటనకు వస్తున్న జనాధరన చూసి కూటమి నాయకులు తట్టుకోలేక పోతున్నారన్నారు. సుపరిపాలనలో తోలఅడుగు అంటు ఇంటికి వస్తున్న కూటమి ప్రభుత్వం నేతలను ప్రజలు నిలదీయాలని ఆయన కోరారు. పలువురు వైసిపి నేతలు, పెద్ద ఎత్తున కార్యకర్తలు తదిత రులున్నారు.

## సహకార బ్యాంకులో వ్యవస్థాగత మార్పులు చేపట్టాలి



**కోవూరు జూన్ 9 ప్రభాతవార్త** సహకార బ్యాంకు వ్యవస్థాగత మార్పులు చేపట్టాలని కోరుతు దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారంకోవూరు రైల్వే రోడ్డులోని సహకార బ్యాంకు ఎదుట సహకార పరపతి సొసైటీలలో పనిచేస్తున్న ఉద్యోగులు సిబ్బంది అంతా నల్ల బ్యాడ్జిలు దరించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కట్టు బానిసలుగా మార్చే కార్మిక కోడ్‌లను ఉపసహంరించాలని ,అదే విధంగా పదవి విరమణ వయస్సు 62 పెంచాలని అన్నారు. సహకార సంఘాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలన్నారు.సంఘాలలో 2019 తరువాత పనిచేస్తున్న ఉద్యోగులందరిని పర్మినెంట్ చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. సహకా సంఘాలకు పెట్టుబడి సహాయాన్ని అందచేయాలని డిఏతో కూడిన పెన్షన్ సౌకర్యాన్ని సహకార బ్యాంకులో పనిచేస్తున్న ఉద్యోగులందరికి వర్తింప చేయాలని వారు డిమాన్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో సహకార సొసైటీలలో పనిచేస్తున్న సిఇఒలు ఉద్యోగులు అందరు పాల్గొన్నారు.

## మండల సమావేశాలకు సభ్యులురారు ,అధికారులూ లేరు



**కలిగిరి, జులై 9, ప్రభాతవార్త;**బుధవారం జరిగిన కలిగిరి మండల సర్వసబ్య సమావేశం మొక్కుబడిగా జరిగింది. సర్వసబ్య సమావేశానికి 23మంది సర్పంచిలు 13మంది యంపిటిసిలు, ఒక కోఆప్షన్ సభ్యులు , జడ్పీటీసి సభ్యులు , అధికసంఖ్యలోఅన్ని శాఖల అధికారులు పాల్గొనాల్సి ఉంది.ప్రతి మూడు నెలలకు ఒకసారి మండల సమీక్షా సమావేశంలో చర్చించాల్సిన అంశాలు ఎన్నో ఉంటాయి.ప్రజా ప్రతినిదులు తెలుసుకోవాల్సి అంశాలు వాటిని గ్రామాలలో తెలి యజేయాలిన విషయాలు ఎన్నో ఉంటాయి. ప్రతి డిపార్ట్‌మెంటునుండి తెలియజేయాల్సిన అంశాలు ఇలా ఎన్నో,ఎనెన్నో ఉంటాయి. అంతేగాక మండల సమావేశానికి ప్రభుత్వం కొంత నగదు కర్చు పెడుతుంది. ఇన్ని విషయాలు ఉన్న మండల సర్వసభ్య సమావేశానికి గైరు హాజరుకకావడమంటే ఓపథకం ప్రకారమైనా అయి ఉండాలి. లేదంటే అక్కడ చెప్పేది మేము వినేది ఏముందిలే అనైనా అనుకోని ఉండాలి. ఒక భాద్యతగా ప్రజా ప్రతినిదులుగా ఎన్నికైనా ప్రజా ప్రతినిదులు సమావేశాలకూ తప్పక హాజరుకావలసి ఉంది. అదేవిదంగాభాద్యతకలిగిన అధికారులుగా సమావేశాలకు హాజరై తాము చేసిన పనులను ప్రభుత్వం చేసే అబివృద్ది పనులను ప్రజలకు చేరవేసేందుకు సభ్యులకు వివరించాల్సిన అధికారులు ఇలా బాద్యితా రాహిత్యంగా వ్యవహరిస్తే ఎలా అని ప్రజలు చర్చిం చుకుంటున్నారు. వీరందరూ ఇకనైనా మారుతారో లేక ఏమౌతుందిలే మనగురించి అనుకునేది ఎవరులే అని సరిపెట్టుకుంటారో వేచి చూడాలిమరి?ఏమంటరు ప్రజలారా!!

## మహిళా ఉపాధ్యాయురాలిపై దాడి

### - రెండేళ్లుగా ప్రధానోపాధ్యాయుడి వేదింపులు, చివరకు బదిలీ కావడంతో దాడి
### - ఉపాధ్యాయురాలి భర్తపై కూడా దాడి, గాయాలు
### - ప్రధానోపాధ్యాయుడి వ్యవహారా శైలిపై గతంలో నూ గ్రామస్తులు ఫిర్యాదు



**దగదర్తి, జులై 9, ప్రభాతవార్త** దగదర్తి మండలం కట్టుబడిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.వెంకట సుబ్బారావు అదేపాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయురాలిపై దాడి చేసి గాయ పరచ డంతో పాటు ఆమె భర్తపై కూడా దాడి చేసిన సంఘటన మండలంలో రెండు రోజుల నుంచి తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కట్టుబడిపాలెం నుంచి మనుబోలు మండలానికి బదిలీ కావడంతో అవసరమైన పత్రాల కోసం వెళ్లిన ఉపాధ్యాయురాలితో వెకిలిగా మాట్లాడి పాఠశాలలోనే దాడి చేయడం, ఆమెకు తోడుగా వెళ్లిన ఆమె భర్తపై కూడా దాడికి దిగడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. దగదర్తి ఎస్సై, సిబ్బంది ప్రస్తుతం రొట్టెల పండుగ బందోబస్తు విధుల్లో ఉండటంతో ఫిర్యాదు విషయం గోప్యంగా ఉంచారు. బాధితుల కథనం మేరకు కట్టుబడిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో 2017 నుంచి 2025 వరకు సుమారు 8 సంవత్సరాల పాటు పని చేసిన ఉపాధ్యాయురాలికి ఇటీవల జరిగిన బదిలీల్లో మనుబోలు మండలానికి బదిలీ అయింది. బదిలీ సందర్భంగా అవసరమైన పత్రాల కోసం ప్రధానోపాధ్యాయుడు వెంకట సుబ్బారావును సంప్రదించగా పాత గొడవలు మనసులో పెట్టుకుని జాప్యం చేశాడు. గత రెండేళ్లుగా వెంకట సుబ్బారావు బాధిత ఉపాధ్యాయురాలిని అసభ్యకర వ్యాఖ్యలతో వేదిస్తుండటంతో ఎంతఃటకి కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ గొడవను దృష్టిలో ఉంచుకుని బదిలీ సంద్భంగా అవసరమైన పత్రాలు ఇవ్వకుండా వేదించడం మొదలు పెట్టాడు. దీంతో ఉపాధ్యాయురాలు, ఆమె భర్త కావలి డిప్యూడి డీఈఓని ఆశ్రయించగా వారి సూచనల మేరకు ఈనెల 7వ తేదీన కట్టుబడిపాలెం పాఠశాలకు వెళ్లారు. వీరిని చూసిన ప్రధానోపాధ్యాయుడు వెంకట సుబ్బారావు లాస్ట్‌పే సర్టిఫికేట్, సర్వీస్ రిజిస్టర్ వివరాలు ఇవ్వకుండా మరోసారి నీచంగా మాట్లాడటంతో ఆమె భర్త కలుగజేసుకున్నాడు. దీంతో ఆమె భర్తను గెట్ అవుట్ అంటూ దుర్భాషలాడుతూ మహిళా ఉపాధ్యాయురాలి గొంతు పట్టుకుని గోడకు అదిపెట్టి దాడి చేశాడు. అడ్డుకోబోయిన భర్తపై కూడా దాడి చేసి గాయపరిచాడు. దీంతో బాధితులు నేరుగా దగర్తి పోలీసు స్టేషన్ చేరుకుని ఫిర్యాదు చేశారు. కాగా ప్రధానోపాధ్యాయుడి తీరుపై గతంలో గ్రామస్తులు కూడా కావలి ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. విద్యార్థినులతో ప్రధానోపాధ్యాయుడి తీరు సరిగా లేదంటూ ఫిర్యాదు చేసినట్లు సమాచారం

- ఫిర్యాదు విషయం తెలిసి... బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిన తరువాత ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులను రెండు వర్గాలుగా చీల్చి మద్దతు కోసం ప్రయత్నాలు చేపట్టాడు. అదే విధంగా మీడియా కూడా తప్పుడు కథనాలు రాయిస్తున్నారని బాధితులు మండిపడుతున్నారు.

## రద్దీకి అనుగుణంగా బందోబస్తు



**నెల్లూరు క్రైమ్, జులై 9, ప్రభాతవార్త** జిల్లా యస్.పి కృష్ణకాంత్ ఆదేశాల మేరకు అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్. సౌజన్య ఆధ్వర్యంలో పోలీసు బందోబస్త్ నడుమ భక్తుల మనోభావాలకు అనుగుణంగా జరుగుతున్న రొట్టెల పండుగ ప్రశాంతంగా జరుగుతోంది. భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని బందోబస్త్ ను అనుక్షణం పర్యవేక్షిస్తూ అధికారూలకు ఎస్పీ పలు సూచనలు చేస్తున్నారు. వృద్ధులకు, దివ్యాంగులకు దర్గాదర్శనం ,రొట్టెల మార్పిడికి అన్ని విధాల సహకరిస్తూ వారికీ దర్శనాలు సజావుగా జరిగేటట్లు సేవలు అందించిన నెల్లూరు పోలీసులను యాత్రికులు అభినందిస్తున్నారు. దర్గాలో డ్రోన్, పిటిజెడ్, సిసిటివి పుటేజిలను పరిశీలించి, బందోబస్త్ సిబ్బందికి ఎస్పీ సూచనలు చేశారు. నాల్గవ రోజు వరకు 125 మంది తప్పిపోయిన చిన్నారులను తల్లిదండ్రుల వద్దకు పోలీ సులు చేర్చారు. సిసిఎస్ పోలీసులు బుధవారం ముగ్గరు పిక్ పాకెటర్స్,5మొబైల్ ఫోన్స్, 6పర్సులు, ఒక ఎటిఎం ఛేధించి అందజేయడం జరిగింది. నాల్గవ రోజు సుమారు 5000 యాత్రికుల వాహనాలను ఎలాంటి ట్రాఫిక్ సమస్యలేకుండా పార్కింగ్ చేసుకున్నట్లు వెల్లడించారు.దర్గాలోనికి ప్రవేశం,నిష్క్రమ ప్రదేశాలలో బారికేడింగ్, ఘాట్‌లో రొట్టెలమార్పిడి ప్రదేశాలలో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు పలు సూచనలు చేశారు.

## వేమిరెడ్డి దంపతులపై చర్యలు తీసుకోవాలి



**నెల్లూరు క్రైమ్, జులై 9, ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై అల్లరి మూకల దాడికి కారణమైన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రశాంతి రెడ్డి దంపతులతో పాటు వారి అనుచ రులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వైయస్సా ర్సీపి కోవూరు జడ్పిటిసి సభ్యురాలు శ్రీలత బుధవారం రాత్రి దర్గామిట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రశాం తంగా ఉన్న నెల్లూరులో అరాచక రాజకీయాలకు తెరతీశారని, ఇందుకు కారణమైన వేమిరెడ్డి దంపతుల అనుచరులు కోడూరు కమలాకర్ రెడ్డి, ఇంత మల్లారెడ్డి, జెట్టి రాజగోపాల్ రెడ్డి, కృష్ణ చైతన్య ఇతరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో వైఎస్ఆర్సిపి మహిళా విభాగం అధ్యక్షురాలు సునంద రెడ్డి తదితరులు ఉన్నారు.

## నేడు చేజర్లలలో మంత్రి ఆనం జన్మదిన వేడుకలు



**చేజర్ల జులై 9 ప్రభాతవార్త** చేజర్ల మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గురువారం మద్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి 74 వ జన్మదిన వేడుకలు మండల టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్ తెలుగుదేశం మండల ప్రధానకార్యదర్శి తలపనేని జయంతులనాయుడు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరగనున్నాయి. ఈవేడుకలకు మండలంలోని తెలుగుదేం,బిజెపి,జనసేన నాయకులు ప్రజా ప్రతినిధులు , అధికారులు హాజరు కావాలని కోరారు.

## గొప్ప ఆధ్యాత్మిక, సాంస్కృతిక ఉత్సవం
## బారాషహిద్ దర్గా రొట్టెల పండగ

**- రాష్ట మాదిగ సంక్షేమ కార్పొరేషన్ చైర్పర్సన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి**



**నెల్లూరు కలెక్టరేట్, జులై 9, ప్రభాతవార్త** బుధవారం సాయంత్రం నెల్లూరు బారాషాహిద్ దర్గాను సందర్శించి, స్వర్ణాల చెరువులో ఆరోగ్య రొట్టెను ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నెల్లూరు రొట్టెల పండుగకు 400 సంవత్సరాలకు పైగా ఘన చరిత్ర ఉందని, ఇటువంటి గొప్ప పండుగలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. రొట్టెల పండుగను గతంలోనే రాష్ట్ర పండుగగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించి, పండుగ నిర్వహణకు పెద్దఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నట్లు ఆమె చెప్పారు. దర్గా ఆవరణలో లక్షలాది మంది భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరిశుభ్రతకు పెద్దపీట వేశారని, భక్తుల భద్రతకు పోలీస్ శాఖ చేపట్టిన పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు బాగున్నాయని ఆమె చెప్పారు. తాను ప్రగాఢ విశ్వాసంతో ఆరోగ్య రొట్టెను పట్టుకున్నానని, తిరిగి వచ్చే ఏడాది రొట్టెను వదులుతానని ఆమె చెప్పారు. రొట్టెల పండుగను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేసిన సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారాయణకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. తొలుత దర్గాలోని బారాషాహిదులను దర్శించుకున్న ఆమెకు ముజావర్లు ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.

## బూత్ స్థాయి అధికారులు సమర్థవంతమైన సేవలందించేందుకు కృషి చేయండి

**- నెల్లూరు ఆర్డీవో నాగ సంతోష్ అనూష**




**నెల్లూరు అగ్రికల్చర్, జులై 9, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బూత్ స్థాయి అధికారుల శిక్షణా కార్యక్రమం మొదలైంది. 118 -రూరల్ నియోజకవర్గం పరిధిలోని బూత్ స్థాయి అధికాఉల కొరకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. 9వ తేదీ మొదటి రోజు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో నెల్లూరు ఆర్డీఓ ఎస్ఎస్ అనూష్ పాల్గొని బూత్ స్థాయి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. 9వ తేదీ బుధవారం నుంచి ఈనెల 17వ తేదీ వరకు ఈ శిక్షణా కార్యక్రమం కొనసాగుతుందని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. బూత్ స్థాయి అధికారులందరూ వారికి కేటాయించిన తేదీలలో తప్పకుండా శిక్షణా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఎన్నికల ప్రక్రియలో బూత్ స్థాయి అధికారుల పాత్ర ఎంతో కీలమైందన్నారు. ఓటరు నమోదు పక్రియ మరణించిన ఓటర్ల తొలగింపు, తుది ఓటర్ల జాబితా తయారీ తదితర అంశాలలో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సమర్ధవంతంగా సేవలందించాలని వివరించారు. సచివాలయాల సిబ్బందికి ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా ఎవరైనా బదిలీ కాబడి ఉంటే ఉత్తర్వులు అందుకున్నప్పటికి ఈ శిక్షణా కార్యక్రమానికి తప్పక హాజరు కావాలని తెలిపారు. మీమీ పరిధిలో ఉన్న సూపర్‌వైజర్లందరూ బూత్ స్థాయి అధికారులు శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని రూరల్ నియోజకవర్గ ఎలక్ట్రోరల్ అధికారి పర్యవేక్షించారు. పలువురు రెవెన్యూ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఓర్వలేకనే... నీచమైన ఆరోపణలు




**వింజమూరు, జులై 9, ప్రభాతవార్త** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూడలేకనే కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి నీచమైన ఆరోపణలు చేశాడని ఇలాంటి వారిని రాజకీయాల నుండి బహిష్కరించాలని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు.బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో దేశం నేతలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఒక మహిళా ఎమ్మెల్యేని చూడకుండా సంస్కారహితంగా మాట్లాడటం దారుణం అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో మహిళలపై నోరు పారేసుకోవడం ఆ పార్టీ నేతలకు కొత్త ఏం కాదన్నారు. ఆ పార్టీ అధినేత సొంత చెల్లిలిపైనే దుర్భాషలాడిన ఉద్దంతాన్ని రాష్ట్ర ప్రజలందరూ చూశారన్నారు. సభ్యత సంస్కారం లేని వ్యక్తులు మాట్లాడే మాటలకు ప్రజలేబుద్ది చెబుతారన్నారు. రాజకీయంగా ప్రశాంతిరెడ్డిని ఎదుర్కోలేక అసభ్య పదజాలంతో ప్రశాంతమ్మను దూషించారన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై స్థానిక ఎమ్మెల్యే మాట్లాడటం రుచించని ప్రసన్న తన పార్టీ కార్యక్రమంలో ఇలాంటి వ్యాఖ్యలు చేసి కోవూరు ప్రజానీకంతో పాటు రాష్ట్ర ప్రజలతో చీ కొట్టించుకున్నాడు. ప్రశాంతమైన రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పక్కా ప్రణాళికతో ఇలాంటి విష సంస్కృతికి బీజం వేశారన్నారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు రాజకీయాల్లోకి మహిళల్లో రావాలనే సంకల్పంతో అనేక చట్టాలను తీసుకురావడం జరిగిందన్నారు. అలాగే ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించడంతో పాటు ఉద్యోగ భద్రతకల్పించారన్నారు. మహిళల పట్ల గోరంగా ఉన్న వారికి కఠిన శిక్షణ అమలు పరుస్తున్నారు. పార్టీలో మహిళలకు సముచిత స్థానం కల్పించడంతో పాటు సోదరీ భావంతో మెలగడం వారికి అండగా ఉండడం తద్వారా ఆడపడుచుల ఆశీర్వాం తెలుగుదేశం పార్టీ పొందుతుందన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నుండి కింది స్థాయి నాయకత్వం వరకు మహిళలను కించపరచడం అఘోర పరచడం సభ్య సమాజం తలదించుకునేలా మాట్లాడటం వారి నైజం అన్నారు. జిల్లాలో నల్లపరెడ్డి కుటుంబంకు గతంలో మంచి కీర్తి ప్రతిష్ఠలు ఉండేవని నేడు ఆ కుటుంబంలో జన్మించిన నల్లపురెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి ఆ వంశం కీర్తి ప్రతిష్ఠలను బుగ్గిపాలు చేస్తూ వైసీపీ సంస్కృతికి బీజం వేశారన్నారు. గతంలో వేమిరెడ్డి కుటుంబంతో హోమాలు చేయించి నాడు దేవత మూర్తులను అభివర్ణించి నేడు వెకిలి మాటలు మాట్లాడటం సబబు కాదన్నారు. వేమిరెడ్డి దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాలను చూసి రాష్ట్ర ప్రజలు ఇలాంటి దంపతులు తమ జిల్లాలో లేరని బాధపడుతున్నారని అలాంటి వ్యక్తునలు మాట్లాడటం బాధాకరమన్నారు. వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని, ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. ఇప్పటికైనా ప్రశాంతిరెడ్డికి క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గూడా నర్సా రెడ్డి, గణపం సుదర్శన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, కోడూరు నాగిరెడ్డి, బందారు సత్యానారాయణ ,చేబ్రోలు వసంతరావు, మంచాల శ్రీనివాస నాయుడు, దేగ మధు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వైసిపి నేత మాతృమూర్తికి మాజీ ఎమ్మెల్యేపరమార్శ



**కావలి రూరల్,జులై 9ప్రభాతవార్త** కావలి పట్టణం 23 వ వార్డు వైఎస్ ఆర్సిపి ఇన్‌చార్జ్ రాజశేఖర్ మాతృ ముర్తిని బుధవారం కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పరమార్శించారు. రాజశేఖర్ మాతృ మూర్తి అనారోగ్యానికి గురై నెల్లూరులోని డిఎస్ఆర్ న్యూరో ఆసుపత్రిలో చికిత్సపొందు తుండటంతో నెల్లూరులోని ఆసుపత్రికి వెల్లిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆమెను పరమార్శించి ఆమె ఆరోగ్యపరిస్థిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పలువురు వైసిపి నేతలు వున్నారు.